RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




13.04.2024 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:267

## బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వన్ని ఇబ్బందులు పెట్టే ప్రయత్నాలు మంత్రి దుర్భిళ్ళ శ్రీధర్ బాబు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 : మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం స్థాయిలో పరిధిలోని బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు,ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినోద్ కుమార్ మాట్లాడుతూ...

కాకా వెంకటస్వామి కుటుంబానికి పెద్దపల్లి నియోజకవర్గంతో 60 ఏళ్ల అనుబంధం ఉంది.అదే స్ఫూర్తితో ముందుకు వచ్చిన వంశీకృష్ణను ఆశీర్వదించి మీకు సేవ చేసే అవకాశం ఇవ్వండి,బెల్లంపల్లి నియోజకవర్గంలో 50 వేలకు పైగా మెజారిటీతో గెలిపిస్తే,అందుకు కృషి చేసిన నాయకులను,కార్యకర్తలను గుర్తించి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తా,ఎంపీ ఎన్నికల తర్వాత బెల్లంపల్లిలోని సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారందరికీ ఇండ్ల పట్టాలు ఇప్పిస్తా..

అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వన్నిక ఇబ్బందులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.10 ఏండ్లలో మూడు నెలల్లో నే ప్రజల సమస్యలు పరిష్కారిస్తున్నం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం,%జు+టా%,స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ ద్వారా బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు ఎమ్మెల్యే వినోద్ ఈ ప్రాంతానికి కాక అనేక సేవలు చేశారు.శ్రీపాద ఎల్లంపల్లి నీటికి బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అందించి మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కోరారు.20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చి బిజెపి ప్రభుత్వం మోసం చేశారు.%టా×జ% ని ప్రైవేట్ కు అమ్ముకునే ప్రయత్నాలు చేస్తుంది బిజెపి సింగరేణి ప్రైవేట్ పరం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చూస్తుంది.రైతు కు న్యాయం చేసిన ఘనత బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలకు లేదు.రైతులను ఆదుకోని బిజెపి ప్రభుత్వానికి ఓటు వేద్దామా,బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమిటి,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ కు ఓటెద్దామా, తెలంగాణ దోచుకుని ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసే పార్టీలకు ఓట్లు వేద్దామా అని ప్రజలు ఆలోచించాలి.బి ఆర్ ఎస్ బిజెపి ప్రభుత్వాలు చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్నాయి.

బెల్లంపల్లి నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మంచినీటి హామీ ఏమైంది

ప్రతిపక్షం లో బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు

మంచినీటి సమస్యలు ఏర్పడకుండా చూస్తాం.బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పారు.కాక వెంకట స్వామీ ఆలోచనతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు వదిలి పెట్టు లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం నిర్మించారు పారిశ్రామిక రంగం లో మంచి ఆలోచన అన్న వ్యక్తి గడ్డం వంశీ కృష్ణ రైతుల గురించి రైతుల సమస్యల పై పార్లమెంట్ లోవ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ...రాష్ట్రంలో నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కులస్తుల గౌరవాన్ని కాపాడుతాం.కాకా వెంకటస్వామిని పెద్దపల్లి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎంపీగా గెలిపించి ఆదరించారు. కాకా స్ఫూర్తితో ప్రజల సేవ కోసం మీ ముందుకు వచ్చిన వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించండి. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాకా కృషి ఫలితమే.రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ రీఓపెనింగ్ కు కాకా ఎంతో కృషి చేశారు.

# కవితకు చుక్కెదురు 3 రోజుల సీబీఐ కస్టడీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆమెను 3 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఈ నెల 15 వరకూ ఆమెకు సీబీఐ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలిసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.దీన్ని వ్యతిరేకిస్తూ.. కవిత కోర్టులో పిటిషన్ వేశారు. ఇప్పటికే సీబీఐ తనను ప్రశ్నించిందని.. అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ అడుగుతోందని కవిత తెలిపారు. తనను కస్టడీకి ఇవ్వొద్దని కోరారు.ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమెను గురువారం అరెస్ట్ చేసిన సీబీఐ శుక్రవారం ఉదయం కోర్టులో హాజరుపరిచింది. దీనిపై విచారించిన న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది. కవితను 5 రోజుల కస్టడీకి అప్పగించాలని.. ఆమె నుంచి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. దీంతో కోర్టు రూం నుంచి కవితను అధికారులు తీసుకెళ్తుండగా కవిత మాట్లాడారు. తనను సీబీఐ అరెస్ట్ చేయడం అక్రమమని కవిత అన్నారు. 'న్యాయ సలహా కావాలని అడిగినా నన్ను అరెస్ట్ చేశారు. నన్ను సీబీఐ అరెస్ట్ చేస్తున్నారనే విషయాన్ని రాత్రి 10:30కు చెప్పారు. మా లాయర్లతో మాట్లాడాలని చెప్పాను' అని పేర్కొన్నారు. అటు, కోర్టులో కవిత తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీబీఐ కవితను అరెస్ట్ చేసిందని చెప్పారు. ఆమెను అక్రమంగా అరెస్ట్ చేశారని.. హక్కులు కాపాడాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత కీలక సూత్రధారి అని సీబీఐ పేర్కొంది. 'అప్రూవర్ మాగుంట, శరత్ చంద్ర సెక్షన్ 161. 164 కింద కవిత పాత్రపై వాంగ్మూలం ఇచ్చారు. అయినా కవిత దర్యాప్తునకు సహకరించడం లేదు. మా వద్ద ఉన్న ఆధారాలతో ఆమెను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాలి. గతంలో ఆమెను విచారణకు పిలిచినా హాజరు కాలేదు. అభిషేక్ బోయినపల్లి భారీ ఎత్తున డబ్బు హవాలా రూపంలో చెల్లించారు. ఈ డబ్బును గోవా ఎన్నికల్లో ఖర్చు పెట్టారు. సౌత్ గ్రూప్ నుంచి రూ. 100 కోట్లు సమీకరించినట్లు వాట్సాప్ చాట్ ధృవీకరిస్తోంది.' అని సీబీఐ కోర్టుకు తెలిపింది. దీనికి సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు కోర్టుకు అందజేశామని పేర్కొంది.కాగా, ఢిల్లీ లిక్కర్ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు హైదరాబాద్‌లో కవితను అరెస్ట్ చేశారు. ఆమె కస్టడీని ఇప్పటికే మూడు సార్లు పొడిగించింది కోర్టు. కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఈ క్రమంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. ఇప్పుడు ఆమె బయటకు రావాలంటే ఈడీ కేసులోనే కాదు సీబీఐ కేసు లోనూ బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంటుంది.

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తం ఎన్నికల ప్రచార రథాల ప్రారంభం

**జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ**

**అభ్యర్థి నీలం మధుకు విజయ తిలకం దిద్ది ప్రచార శంఖారావం పూరించిన మంత్రి కొండా సురేఖ.**

**పాల్గొన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత రావు, tsiic చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

**సెగ్మెంట్ ను చాలెంజ్ గా తీసుకున్నాం**

**కెసిఆర్, హరీష్ రావు లకు కాంగ్రెస్ సత్తా చూపిస్తాం**

**కాంగ్రెస్ పటిష్టంగా ఉంది అని కార్యకర్తలు అందరూ నిరూపించాలి**

**నీలం మధును గెలిపించి సంబరాలు చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలి**

**రుద్రారంలో ప్రచార వాహన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ**







సంగారెడ్డి పటాన్చెరు ప్రజ బలం ప్రతినిధి:

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ గడ్డపై తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేయబోతున్నాం అని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథాలను పటాన్ చెరు మండలం రుద్రారం గణేష్ దేవస్థానం వద్ద మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ ను కాంగ్రెస్ పార్టీ ఛాలెంజ్ గా తీసుకున్నదని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ఈ మెదక్ సెగ్మెంట్ లో ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ సత్తాను చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది అని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి నిరూపించాలి అని



తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించే బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఎంపీ ప్రాతినిథ్యం తప్పనిసరని, ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నాం అని అన్నారు.

మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి, అభ్యర్థి నీలం మధును గెలుపునకు కృషి చేయాలన్నారు. రేపటి నుండి ప్రచారం ముమ్మరం కానుందని, ఎన్నికలలో విజయకేతనం ఎగురవేసి, సంబురాలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి సురేఖ కార్యకర్తలకు సూచించారు.

**కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్యే పోటీ...**

**మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..**

ఈ ఎంపీ ఎన్నికలలో మెదక్ పార్లమెంటు పరిధిలో బిఆర్ఎస్ కాంగ్రెస్కు మధ్య పోటీ ఉంటుందని, ఇంకో పార్టీ పేరు కూడా తీయవద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎమోషన్లకు పోయి ఆ పార్టీ వ్యక్తిని గిల్ల వద్దని కార్యకర్తలకు సూచించారు. బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని, అతని గెలుపు ఎంతో అవసరమని అన్నారు. ఇందుకోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ అడ్డా మెదక్...

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీకి అరుదైన అవకాశం దక్కిందని, మిగతా అభ్యర్థులు ఇద్దరు కూడా అగ్రవర్ణ కులాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ఇందిరా ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ మెదక్ సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు. ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మైనంపల్లి హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మునిసిపల్, పట్టణ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాబలం

13.04.2024 శనివారం

# గురివింద నీతిలా మోడీ అవినీతి

బిజెపి నేతలు వల్లిస్తున్న నీతిసూక్తుల తీరు చూస్తుంటే 'ఎదుటివారికి చెప్పేటందుకే నీతులు' చందంగా వుంది. 'అవినీతిపరులు వుండాల్సింది జైల్లోనే' అని ఎన్నికల సభల్లో ప్రధాని పదేపదే చెబుతున్నారు. అదే నిజమైతే 'కరప్ట్ మోడీ.కామ్' వెబ్‌సైట్ ప్రకటించిన వంద కుంభకోణాల బిజెపి వివరాలు చూస్తే ఆ పార్టీ నేతల్లో అత్యధికమంది వుండాల్సింది జైళ్లలోనే. మోడీ పాలనా కాలంలో దేశంలో, బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన అవినీతి కుంభకోణాలకు కాదేదీ అనర్హం అన్నట్లుగా దేశభద్రతకు సంబంధించిన ఆయుధాలు మొదలుకొని, ప్రజారోగ్యానికి అవసరమైన మందులు, పాఠశాలల్లో చిన్నపిల్లలకు ఇచ్చే చిక్కీల వరకు అవినీతిని సర్వవ్యాపితం చేశారు. ఇంతా చేసిన వీరే 370- 400 సీట్లు ఇవ్వాలని%ఊా%పరీక్షలు రాయకుండానే నూరు మార్కులు కోరుకునే రౌడీ విద్యార్థి లాగా ఈ దేశ ప్రజలను డిమాండ్ చేస్తున్నారు.

కరప్ట్ మోడీ.కామ్ వెబ్‌సైట్‌లో ఇంగ్లీషు అక్షర క్రమం 'ఎ' నుండి 'జెడ్' వరకు ఒక్కో అక్షరాన్ని క్లిక్ చేస్తే దానికి సంబంధించిన బిజెపి కుంభకోణాల జాబితా వస్తుంది. ఈ వెబ్‌సైట్ ప్రకటించిన వంద కుంభకోణాల్లో కొన్నింటిని పరిశీలిస్తే వీరి గురువింద గింజ నీతి అర్థమవుతుంది. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా డైరెక్టర్‌గా వున్న అహమ్మదాబాద్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులో పెద్దనోట్ల రద్దు సందర్భంగా కేవలం ఐదు రోజుల్లో రూ.745.58 కోట్ల పెద్ద నోట్లు జమ అయ్యాయి.

దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇదో రికార్డు అవినీతి. మోడీ ప్రధాని అయిన తర్వాత అమిత్‌షా కుమారుడు జే షా కు చెందిన కంపెనీ టర్నోవర్ ఒక్క సంవత్సర కాలంలో 16 వేల రెట్లు పెరిగింది. కంపెనీ ఆదాయం కేవలం రూ.50,000 నుంచి ఒక్క ఏడాదిలోనే రూ.80,00,00,000కు పెరిగింది. ఇది ప్రపంచ ఎనిమిదో వింత! కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి కిరణ్ రిజిజు, అతని బంధువు-కాంట్రాక్టర్ గోబోరు రిజిజు నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్‌లో భాగంగా రెండు ఆనకట్టల నిర్మాణంలో రూ.450 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు ఈ విద్యుత్ సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సతీష్ వర్మ నివేదికల్లో స్పష్టంగా పేర్కొ న్నారు. అయినా ఆయన కేంద్రమంత్రిగానే కొనసాగారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి డి.వి.సదానందగౌడ కర్ణాటక ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 2012 జనవరిలో మార్కెట్ ధర ఎకరం మూడు కోట్లు వున్న ప్రభుత్వ భూమిని ఎకరం కేవలం రూ.60 లక్షల చొప్పున పది ఎకరాలు ప్రైవేట్ వ్యక్తులకు అమ్మిన కుంభకోణంలో వున్నారు. ఇలా అనేకమంది కేంద్ర మంత్రుల అవినీతి భాగోతం ఈ వెబ్‌సైట్‌లో వుంది.

దేశంలో ఆరు అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణను ప్రైవేటీకరించాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు టెండర్లు పిలిచారు. ఆరింటిలో ఐదింటిని అదానీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ దక్కించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూపుకు విమానాశ్రయాలు నిర్వహించిన అనుభవం ఏ మాత్రం లేకపోయినా దేశాధినేతల దీవెనలతో ఏకపక్షంగా ఆయన ఈ టెండర్ దక్కించుకోగలిగారు. అయితే కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రైవేటీకరించడాన్ని అక్కడ అధికారంలో వున్న వామపక్ష ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినా కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని బేఖాతరు చేసి టెండర్ పిలిచింది. విమానాశ్రయ నిర్వహణకు ఒక్కో ప్రయాణికునికి రూ.168 ఇవ్వాలని అదానీ సంస్థ టెండర్ వేయగా, రూ.135కు మేమే నిర్వహించగలమని కేరళ రాష్ట్ర ప్రభుత్వం 'ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా టెండర్‌లో పాల్గొన్నది. అయినా అదానీకే అప్పగించడం వెనుక కోట్ల అవినీతి, ఆశ్రిత పక్షపాతం వుంది. ప్రభుత్వ ప్రకటనలు దినపత్రికలకు, టీవీ ఛానళ్లకు ఇస్తారు. ఇందుకు భిన్నంగా మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వం రూ.14 కోట్లను ప్రకటనల పేరుతో వెబ్‌సైట్ పత్రికలకు ఇచ్చింది. ఈ డబ్బు పొందిన 234 వెబ్‌సైట్ పత్రికల అడ్రసే లేదు. ఒకవైపు పత్రికాస్వేచ్ఛను హరించివేస్తూ, మరోవైపు అక్రమంగా కోట్ల రూపాయలను పత్రికల పేరుతో కాజేశారు.

బిజెపి ఎంపీ ఆర్.పి.శర్మ కుమార్తె అస్సాంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అక్రమాలకు తెగబడ్డారు. పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ఇప్పటి వరకు విన్నాం. కానీ ఇక్కడి బిజెపి నేతలు డబ్బులు తీసుకుని జవాబు పత్రాలే సప్లయి చేసి కొత్త చరిత్ర సృష్టించారు. లక్షల రూపాయల విలువచేసే చదరపు గజం భూమిని కేవలం ఒక్క రూపాయి నుండి 32 రూపాయల చొప్పున 14,305 ఎకరాల భూమిని గుజరాత్‌లో అదానీ గ్రూపుకు బిజెపి ప్రభుత్వం కేటాయించింది. మధ్యప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ ప్యాకేజి కింద రూ.3,860 కోట్లను యుపిఎ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డబ్బుతో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని చెప్పిన బిజెపి రాష్ట్ర ప్రభుత్వం అదే పనుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రూ. 2100 కోట్లు డ్రా చేసుకుని కుంభకోణానికి పాల్పడింది. రాజస్థాన్‌లో ప్రభుత్వ ఆరోగ్య బీమా కింద ప్రైవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కయిన బిజెపి నేతలు వ్యాధులు, వైద్యం పేరుతో వేల కోట్ల రూపాయల క్లెయిమ్ చేసుకున్నారు. దీనిపై ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం కనీసం స్పందించలేదు. గుజరాత్ బిజెపి నేత నళిన్ కోటాడియా 'హవాలా' లావాదేవీల ద్వారా గుజరాత్ సిఐడి రిపోర్టు ప్రకారం రూ.5,000 కోట్లు(వాస్తవంగా రూ.88,000 కోట్లు) అక్రమ డబ్బును బిట్‌కాయిన్ (క్రిప్టో కరెన్సీ)ద్వారా మార్చాడు. ఈయన ప్రత్యక్షంగా బిజెపి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా, పరారీలో వున్నట్లు పోలీసు రికార్డుల్లో వుండడం బిజెపి మాయాజాలం.

గోవా ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో మనోహర్ పారికర్ తనకు సన్నిహితుడైన నీలేష్ అమోంకర్‌కు చెందిన పట్టో ప్లాజాలోని భవంతిని రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 5,5,10,538 అద్దెకు తీసుకుంది. ఇది ఆ భూమి అమ్మకం ధర కంటే అధికం కావడం విశేషం. చత్తీస్‌గఢ్‌లో 2015-17 మధ్యకాలంలో 111 చిట్‌ఫండ్ కంపెనీల వల్ల 1,33,697 మంది వాటాదార్లు రూ. 484,39,18,122 మోసపోయారు. ఆ రాష్ట్రంలో జరిగిన అతి పెద్ద కుంభకోణం ఇది. లక్ష మందికి పైగా నష్టపోయిన సొమ్మును చిట్‌ఫండ్ కంపెనీల నుండి రికవరీ చేయాల్సిన రాష్ట్ర బిజెపి ప్రభుత్వం కనీస ప్రయత్నాలు చేయకపోవడంపై అనేక అనుమానాలు వున్నాయి. ఇదే రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టా 109 పవర్ ఇ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసింది. తక్కువ ధరకు ఇవ్వడానికి ముందుకు వచ్చిన కంపెనీలను కాదని ఒకే టెండర్ ద్వారా హెలికాప్టర్ ఖరీదులో 30 శాతం డీలర్‌కు కమీషన్ ఇచ్చేటట్లుగా ఒప్పందం చేసుకుంది. ఇందులో కోట్ల రూపాయల అవినీతి జరిగింది. మూడు లక్షల కంటే ఎక్కువ విలువ చేసే ఏ కొనుగోలుకైనా ఈ టెండర్ ద్వారా కొనుగోలు చేయాలనే మహారాష్ట్ర ప్రభుత్వ నిబంధనను గాలికి వదిలి పాఠశాలల పిల్లలకు అందించే చిక్కీల కాంట్రాక్టులో రూ. 206 కోట్ల కుంభకోణానికి బిజెపి ప్రభుత్వం పాల్పడింది. నాటి బిజెపి మంత్రి పంకజా ముండే అనుచరులు ఈ టెండర్లు దక్కించుకున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్రలో 2015-16లో పప్పుధాన్యాల సంక్షోభం వచ్చింది. పాలకులే కృత్రిమ కొరత సృష్టించి, ప్రజల అవసరాల పేరుతో 150 నుండి 200 శాతం అధిక ధర చెల్లించి ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానా నుండి వేల కోట్ల అవినీతి జరగడంతో పాటు, ప్రజలపై ధరల భారం పడింది. మధ్యప్రదేశ్‌లో బిజెపి నాయకుడు రాజేంద్ర సింగ్ డెంటల్ అండ్ మెడికల్ అడ్మిషన్ టెస్ట్ (డి మాట్) పరీక్షాపత్రం లీకేజి కేసులో ముద్దాయి. పది వేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఈ కుంభకోణాన్ని సిబిఐ విచారించి సుప్రీంకోర్టుకు అందచేసిన అఫిడవిట్‌లో "2009 నుండి ఉద్దేశపూర్వకంగా జరిగిన డి మాట్ కుంభకోణంలో ప్రతి సంవత్సరం వేలమంది విద్యార్థులు మేనేజ్‌మెంట్ కోటా నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు పొందార"ని చెప్పింది. అయినా ఆ బిజెపి నేతపై చర్యలులేవు.గుజరాత్‌లో వచ్చిన భూకంపాన్ని అవినీతికి ఉపయోగించుకున్నారు నాటి రాధన్‌పూర్ బిజెపి ఎంఎల్‌ఏ. తన నియోజకవర్గ పరిధిలో దెబ్బ తిన్న పాఠశాల పునర్నిర్మాణం పేరుతో ప్రధానమంత్రి సహాయనిధి నుండి 20 లక్షల 78 వేల రూపాయలు పొంది, ఎలాంటి నిర్మాణం చేపట్టలేదు.

# బద్వేల్ లో కూటమి తరపున ఎన్నికల ప్రచారం



బద్వేలు మున్సిపాలిటీ చెన్నంపల్లె గ్రామంలో శుక్రవారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య తరపున నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు కూటమి బిజెపి అభ్యర్థి రోశయ్య కమలం గుర్తుపై ఓట్లు వేయాలని వారు ఓటర్లను కోరారు తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకట సుబ్బారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలు ఇచ్చారు మే 13వ తేదీ జరిగే పోలింగ్లో కమలం గుర్తుపై ఓట్లు వెయ్యాలని వారు కోరారు

## ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పలేదు ఆర్ఆర్ఆర్

ఏలూరు ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని నేను ఎప్పుడూ చెప్పలేదని నరసాపురం రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామరాజు అన్ని గ్రామాలలో ప్రచారం చేశారని అది వాస్తవమని అన్నారు. అయితే నేను ప్రజాక్షేత్రంలో ఉండాలని రెండున్నర కోట్ల మంది ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు

# జాతరలో చిందులాట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాతర జరగగా,గత రాత్రి డాన్స్ బేబీ డాన్స్ పేరుతో 10మంది యువతులతో ఆలయ కమిటీ సభ్యులు అశ్లీల నృత్యాలతో హోరెత్తించారు. పదుల సంఖ్యలో పోలీసులు జాతరలో విధులు నిర్వహిస్తున్నప్పటికి పట్టించుకోకపోగా ప్రేక్షకుల పాత్ర వహించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ జాతర అయిదు రోజుల్లో దాదాపు రోజుకు 15వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు.అయితే ఆలయానికి వచ్చే భక్తులకు కనీస మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేని ఆలయ ఈ.ఓ రికార్డింగ్ డాన్సులు పెట్టి యువతులతో అసలైన డాన్సులు చేయించాడని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహ్లాద కరమైన వాతావరణంలో చిన్నారులు,కుటుంబ సభ్యులతో కలిసి జాతర తిలకించటానికి వచ్చిన మహిళలు సైతం ఆలయ పరిసరాల్లో అశ్లీల నృత్యాలు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా బాస్ స్పందించి ఈవో పై చర్యలు తీసుకోవాలని భక్తుల కోరుకుంటున్నారు.

# బీజేపీ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ సంచలన కామెంట్స్

వరంగల్ బీజేపీ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య మతంపై హాట్ కామెంట్స్ చేసారు. ఎస్సి రిజర్వేషన్ లో మహ్మద్ కావ్య నాజీరుల్లా ఎలా పోటీ చేస్తారు.. గుంటూరుకు చెందిన మహ్మద్ కావ్య నాజీరుల్లా కు వరంగల్ కు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. గుంటూరు కోడలు కావాలా...? ఓరుగల్లు కొడుకు కావాలా అని అడిగారు. వరంగల్ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఎలుగుబంటి హల్ చల్

పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలం టీ గడూరు గ్రామం జీడి తోటలో ఓ ఎలుగుబంటి హల్చల్ చేసింది. ఎలుగుబంటిని చూసిన రైతులు భయాందోళనతో గ్రామంలోకి పరుగులు తీయగా, యువకులు కేకలు వేయడంతో ఎలుగుబంటి నెమ్మదిగా జారుకుంది.రైతులు ఎలుగుబంట్లు నుండి రక్షణ కల్పించాలని ఆటవీశాఖాధికారులను కోరుతున్నారు.

# టిఫిన్ చేస్తున్న వారిపై దూసుకుపోయిన కారు బాలుడు మృతి



అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరం హెరిటేజ్ కంపెనీ ఎదురుగా జాతీయ రహదారి పక్కన టిఫిన్ చేస్తున్న వారిపై అవంతి కాలేజీ బస్సు దూసుకుపోయింది. ఘటనలో ముస్లిం కుటుంబానికి చెందిన బాలుడు గౌస్(12) మృతి చెందాడు.మరో అయిదురికి గాయాలు అయ్యాయి.



క్షతగాత్రులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు.

పెందుర్తి నుండి పిఠాపురం కారులో వెళ్తూ టిఫిన్ చేసేందుకు బయ్యవరం వద్ద బాధిత కుటుంబం ఆగింది

# పిఠాపురంలో జనసేన ప్రచారం పాల్గోన్న జబర్దస్తు ఆది

పిఠాపురం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను పిఠాపురం నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని జబర్దస్త్ ఫేం,సినీ హాస్యనటుడు హైపర్ ఆది అన్నారు.పిఠాపురం పట్టణం 2,3 వార్డుల్లో పవన్ కళ్యాణ్కు మద్దతుగా స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది ఎన్నికల ప్రచారం చేపట్టారు.ముందుగా శ్రీ గణపతి సచ్చిదానందస్వామిజీకి చెందిన అనఘా దత్తక్షేత్రంలో హైపర్ ఆది ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి,గ్లాసు గుర్తుకు ఓట్లు వేసి పవన్ కళ్యాణ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ కాంట్రాక్టర్ సూరవరపు దివాణం హైపర్ ఆదిని ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఆదికి గ్లాసులను అందజేశారు.ఈ సందర్భంగా స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వీరమహిళ చల్లా లక్ష్మి,జనసైనికులు దానం లాజర్ బాబు,జోగా వేంకటరమణయాదవ్,రెడ్డెం రమేశ్,చెల్లుబోయిన సతీశ్,మార్నీడి రంగబాబు,సూరవరపు కృష్ణార్జునరావు,పల్నాటి మధుబాబు,టీడీపీ నాయకులు గిరీశ్ వర్మ,సోము సత్తిబాబు,జనపరెడ్డి రాంబాబు,బీజేపీ నాయకులు తోట ఏడుకొండలు,కర్నీడి తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు..

## కాపులను నట్టేట ముంచింది ముద్రగడ

తాడేపల్లి గూడెం కాపు కాపు నాయకులు తన తన స్వార్థ రాజకీయాల కోసం కాపులను ఉద్యమాల పేరుతో ఉసిగొల్పి నట్టేట ముంచిన ముద్రగడ కాపు నేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తాడేపల్లిగూడెం కాపు నాయకులు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాపు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు ఉద్యమం పేరుతో కాపులకు ఏదో చేస్తారని నమ్మకంతో కాపులంతా ముద్రగడ వైపు వెళ్తే వారికి మిగిలింది కేసులు తప్ప ఏమీ లేవన్నారు. కాపులపై భరోసా ఉంటే భేషరతుగా పవన్ కళ్యాణ్ కు సపోర్ట్ చేయాల్సింది పోయి జగన్ దేశ ముష్టి కోసం పాగులాడారని ఆరోపించారు. కాపులలో పెద్ద అని చెప్పుకోవడం తప్ప కాపులకు ముద్రగడ చేసిందేమీ లేదన్నారు. మంత్రి పదవి తీసుకున్న కొట్టు సత్యనారాయణ కాపులకు ఏం చేశారని ప్రశ్నించారు. కాపులు ఏమైనా నిర్మాణాలు చేపడితే వారి వారిని వేధించడం తప్ప కొట్టు సత్యనారాయణ ఏం చేశారు అన్నారు. కాపు యువకులను రౌడీ లుగా చిత్రీకరించి కేసులు పెట్టించారని గుర్తు చేశారు. కాపులంతా నిస్వార్థ రాజకీయాల వైపు నిలుస్తారని ప్రజల కోసం పరితపించే పవన్ కళ్యాణ్ వెంటే ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు అడబాల నారాయణమూర్తి,గుండమోగల సురేష్, రామిశెట్టి సురేష్,యడ్లపల్లి శ్రీరామ్,అంబటి కృష్ణ,గట్టు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్ది కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారం

అరకు పార్లమెంట్ రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత . సీతపల్లి గ్రామంలో శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ప్రచార ర్యాలీ రథంపై ప్రారంభించి రంపచోడవరం మెయిన్ రోడ్ వరకు కొనసాగిన ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో యున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన కొత్తపల్లి గీత. ఈ సందర్భంగా రోడ్ షో లో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి ఇదే నాంది . అనంతరం అడ్డతీగలలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో రాస్టంలో జగన్ సైకో అయితే ఇక్కడ మరో సైకో అనంత బాబు అని . గిరిజనులను అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తున్నాడని ఆమె తెలిపారు .

ఓం అభ్యర్ది మిరియాల శిరిశా దేవి మాటాడుతూ అనంత బాబు ఏజన్సీ గిరిజనుల పేరుతో దోపిడి సాగిస్తున్నాడని విమర్శించారు ... ఉమ్మడి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి రానున్న ఎన్నికలలో అరకు పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత, మరియు రంపచోడవరం ఎమ్మెల్యే టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష ను గెలిపించాలని పిలుపునిచ్చారు . ప్రచారంలో ఉమ్మడి పార్టీలకు చెందిన పలువురు నాయకులు,ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, మహిళామణులు, నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు అందించారు

# విచారణకు సహకరించని కవిత

న్యూఢిల్లీ కవితను రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ అధికారులు హాజరు పరిచారు. కవితను ఐదు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును సీబీఐ అధికారులు కోరారు. ఈనెల 6న తీహార్ జైల్లోనే కవితను ప్రశ్నించింది సీబీఐ. తనను సీబీఐ ప్రశ్నించడాన్ని కవిత కోర్టులో సవాల్ చేశారు. ఆ కేసు విచారణ జరగకముందే ఆమెను సీబీఐ అరెస్ట్ చేసింది. కవిత కీలక పాత్రధారి, సూత్రధారి. విజయ్ నాయర్, తదితరులతో కలిసి స్కెచ్ వేశారని సిబిఐ ఆరోపించింది. ఈ మేరకు ఢిల్లీ, హైదరాబాద్ లలో సమావేశాలు జరిగాయి. ఇండోస్పిరిట్ కంపెనీలో కవిత భాగస్వామి అనేది ఇతర నిందితుల వాట్సప్ చాట్స్ లో స్పష్టమైనది. రూ. 100 కోట్లు సౌత్ గ్రూప్ నుంచి సమీకరించి ఆప్ నేతలకు అందించారు. కవిత సూచన మేరకు మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ. 25 కోట్లు (?15 కోట్లు ఒకసారి, ?10 కోట్లు ఒకసారి )అందజేసారు. ఈ విషయాన్ని ఆయన తన వాంగ్మూలంలో వెల్లడించారు. వాట్సాప్ చాట్ సంభాషణలు కూడా ఈ విషయాలను ధృవీకరిస్తున్నాయి. కోర్టుకు వాటిని అందజేసాము. ఢిల్లీ లిక్కర్ విధాన రూపకల్పనలో కీలక కుట్రదారు కవిత. రకరకాల కారణాలతో విచారణకు కవిత సహకరించలేదు. ప్రశ్నించిన అంశాలకు కూడా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేదు. మేము సేకరించిన డాక్యుమెంట్లకి కవిత చెప్పిన సమాధానాలకి పొంతన లేదు. నోటీసు ఇచ్చినా విచారణకు హాజరు కాలేదని సిబిఐ పేర్కొంది.

## కల్లు దుకాణాలపై ఆదివాసి మహిళల దాడి..

అదిలాబాద్ తలమడుగు మండలం, ఉమ్రి, కోసాయి, దహగావ్ గ్రామాల్లో మద్యం దుకాణాల పై ఆదివాసి మహిళలు మూకుమ్మడి దాడులు నిర్వహించి ఈత, తాటికల్లు నిల్వలను ధ్వంసం చేశారు.... తమ గ్రామంలో ఇక నుంచి మద్యపాన నిషేధాన్ని విధిస్తున్నట్లు ఆదివాసి మహిళలే ప్రకటించుకున్నారు... తమ గ్రామాల్లో కల్లు విక్రయాల వల్ల యువత పెడతోవ పడుతున్నారని, అదే విధంగా రైతులు, రైతు కూలీలు కూడా మద్యానికి బానిసలుగా మారి ఆరోగ్యాలు చెడగొట్టుకుంటున్నారంటూ ఒక్కసారిగా ఆందోళనకు దిగి కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించి నిలువలను ధ్వంసం చేశారు... ఇకనుంచి తమ గ్రామంలో కల్లు గాని మద్యం గాని విక్రయించ వద్దంటూ తీర్మానాలు చేసుకున్నారు..

# ప్రాణ త్యాగాల పునాదుల స్వర్ణభారతి

మొదటి ప్రపంచ యుద్ధం (1914–18) ముగిసిన వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రులు, అధిక ద్రవ్యోల్బణ దుస్థితి అనుభవంలోకి వచ్చిన రోజులవి. అధిక పన్నులు, అంటువ్యాధులతో సామాన్య ప్రజాజీవనం తల్లడిల్లిన సమయమది. ఐక్యకూటమిగా జాతీయోద్యమం తిరిగి పుంజుకున్న సందర్భమది. దాదాపు 13 లక్షల భారతీయ జవాన్లు విదేశాల్లో సేవలందించిన ఘడియలవి. దాదాపు 43,000 మంది భారతీయ సైనికులు అమరత్వం పొందిన కష్టకాలమది. భారతీయ జవాన్లలో బ్రిటీష్ వలసపాలన వ్యతిరేకంగా తిరుగుబాటు భావనలు రగులుతున్న సంధి కాలమది. భారత్‌లో స్వాతంత్ర్య పోరాట జ్వాలలు ఎగిసిన రోజులవి. రౌలట్ చట్టంతో తిరుగుబాట్లను అణచివేయడానికి, నిర్బంధించడానికి, అనుమానితుల్ని అరెస్టు చేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టిన దుర్మార్గపు పాలన చూసిన వేళలవి. 13 ఏప్రిల్ 1919 ఆదివారం రోజు భారత స్వాతంత్ర్య పోరాటంలోనే బ్రిటీష్ అధికారుల అమానవీయ, రాక్షస దుర్ఘటనగా జలియన్‌వాలా భాఘ్ నరమేధ ఉదంతం చరిత్రలో నిలిచి పోయింది. అమృత్‌సర్ స్వర్ణదేవాలయ సమీపాన ఉన్న జలియన్‌వాలా భాఘ్ పార్కులో జరిగిన సాయంకాల అహింసాయుత సమావేశంలో పాల్గొన్న దేశ పౌరులు, వైశాఖీ వేడుకల్లో నిరాయుధులైన ప్రజలు సంతోష సాగరంలో మునిగి ఉన్నారు. రౌలట్ చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేశారనే ఆవేశంతో బ్రిగేడియర్–జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ అనాలోచిత, అహంకారపూరిత ఆదేశంతో దాదాపు 50 మంది సాయుధ బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ జవాన్లు ముందస్తు హెచ్చరికలు లేకుండా ఘోరమైన ఫైరింగ్ ప్రారంభించారు. ఈ విచక్షణారహిత, భయంకర 10 నిమిషాల కాల్పుల్లో పిల్లలు, స్త్రీలు, పురుషులు 379 మంది అమాయక పౌరులు, దేశభక్తులు ప్రాణాలు కోల్పోగా, 1,200లకు పైగా అమాయక ప్రజలు గాయపడటం జరిగింది. అమృత్‌సర్‌లో సమావేశాలను రద్దు చేశారనే జనరల్ డైయర్ ప్రకటన తెలియని అమాయకులు తమ సన్నిహితులైన దేశభక్తులు సత్యపాల్, సైఫుద్దీన్‌ల అరెస్టులను వ్యతిరేకిస్తూ జరుపతలపెట్టిన శాంతియుత సమావేశంతో పాటు పౌరులు వైశాఖీ పండుగను కూడా నిర్వహించదలిచారు. అకస్మాత్తుగా, దుర్మార్గంగా జరిగిన 1,650 రౌండ్ల ఆర్మీ ఫైరింగ్ నరమేధంలో వందలాది ప్రాణాలు గాల్లో కలవడం దేశవాసుల్లో ఆవేశాగ్నిని రగిల్చింది. భారత జాతీయ కాంగ్రేస్ వివరాల ప్రకారం ఈ నరమేధంలో 1,000కి పైగా అమరులుకాగా, 1,500 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. భారతీయ దేశభక్తులు ఈ దురంతానికి వ్యతిరేకంగా బ్రిటీష్ వలసపాలన అంతానికి సహాయ నిరాకరణోద్యమానికి నాంది పలికారు. షహీద్? భగత్ సింగ్‌లో విప్లవాగ్ని రగిల్చిన సంఘటనగా జలియన్‌వాలా భాఘ్ నిలిచింది. 1920లో జరిగిన ఈ దుర్ఘటన స్థలంలో స్మారక స్థూపాన్ని నిర్మించాలని భారత జాతీయ కాంగ్రేస్ తీర్మానించింది. 1961 ఏప్రిల్ 13న ఈ స్మారక స్థూపం అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్? చేతుల మీదుగా ప్రారంభించబడింది. జనియన్‌వాలా భాఘ్‌లో నిరంతరాయంగా మండే అఖండ జ్వాలలు, భవన గోడలపై బులెట్ తగిలిన గుర్తులు, తోటలోని బావిలో దూకి మరణించిన జ్ఞాపకాలు నేడు చూపరులలో దేశభక్తిని, కర్తవ్యాన్ని జాగృతం చేస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు. జలియన్‌వాలా భాఘ్ మారణకాండకు వందేళ్లు దాటింది. అయినా దేశభక్తి కలిగిన భారతీయులు ఈ దుర్ఘటనను ఇంకా మరిచి పోలేదు. బ్రిటీష్ పాలకుల దుశ్చర్యలో ప్రాణాలర్పించిన అమాయక ప్రజల త్యాగాల పునాదుల మీద స్వర్ణ భారతాన్ని నిర్మించడానికి అందరం కంకన బద్దులమవుదాం, అఖండ భారతదేశాన్ని అగ్రరాజ్యంగా రూపొందించుకుందాం. జై హింద్?, భారత్ మాతాకీ జై.

# 'రాజ్యాంగ శిల్పి' భీంరావ్ రాంజీ

దేశ ప్రముఖ న్యాయవాది, విద్యాధికుడు, మేధావి, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, కుల నిర్మూలన కృషీవలుడు, సంఘ సంస్కర్త, ఆర్థిక వేత్త, వక్త, ఎడిటర్, మానవ శాస్త్రవేత్త, తత్వవేత్త, రచయిత, దేశ తొలి న్యాయశాఖ మంత్రి(1947–51), అంటరానితనం వ్యతిరేకి అయిన డా: భీంరావ్ రాంజీ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891న మౌ అనబడే ఊరిలో (నేటి యంపీ రాష్ట్రంలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ చివరి సంతానంగా జన్మించారు. మరాఠీ నేపథ్యం కలిగిన అస్పృశ్యులుగా పరిగణించబడే మహార్ కులానికి చెందిన అంబేద్కర్ తండ్రిబ్రిటీష్ ఇండియా ఆర్మీలో సుబేదార్‌గా సేవలు అందించారు. చిన్న వయస్సులోనే అనారోగ్య కారణంగా తల్లి, తొమ్మిది మంది తోబుట్టువులు మృత్యువాత పడగా ఇద్దరు అక్కల, ఇద్దరు అన్నలు మాత్రమే మిగిలారు. తండ్రి మరో వివాహం చేసుకొన్న తరువాత తమ నివాసాన్ని బొంబాయ్‌కి మార్చారు. తన 15వ ఏటనే అంబేద్కర్ 9 ఏండ్ల బాలికను వివాహమాడారు. పాఠశాలలో అంటరానితన దురాచారం మూలంగా ఓ మూలన కూర్చోవడం, అందరు తాగే నీళ్ళను సేవించే అవకాశం లేకపోవడం, ఇతర కుల వృత్తి సేవలు అందుబాటులో లేకపోవటంతో కఠోర శ్రమ చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించారు. బరోడాలో ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి బి. ఏ. (బొంబాయి యూనివర్సిటీ 1912) పూర్తి చేసి బరోడా మహారాజ సంస్థానం నుంచి ఆర్థిక సహాయం పొంది అమెరికా, బ్రిటన్, జర్మనీల్లో ఉన్నత విద్యను కొనసాగించి కొలంబియా యూనివర్సిటీలో ఎం. ఏ.(1915), ఆర్థికశాస్త్రంలో పిహెచ్‌డి (1927), యం యస్‌సి, డి.యస్‌సి(1923 లండన్ యూనివర్సిటీలో) పట్టాలు పొంది 1917లో తన 27వ ఏట స్వదేశం వచ్చి బరోడా పబ్లిక్ సర్వీస్‌లో సేవలు అందించారు. ఉద్యోగంలో కూడాఉన్నత కులాల వివక్షతో అంటరానితనం దురాచార విషవలయంలో చిక్కి పలు అవమానాలు ఎదుర్కొన్నారు. అతి చిన్న వయస్సులో డాక్టరేట్ పట్టా పొందిన అంబేద్కర్ విగ్రహాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఊరు వాడల్లో కనిపించడం ఓ రికార్డుగా నిలుస్తున్నది. అంటరానితనం, అస్పృశ్యత వంటి అమానవీయ దురాచారాలకు వ్యతిరేకంగా నిన్న వర్గాలను చైతన్యపరిచే పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు పరిచారు. రాజకీయ వ్యవస్థలను అవగాహన చేసుకుంటూ సంఘ సంస్కరణల దిశగా కృషి చేయడం, నిమ్న వర్గాల్లో రాజకీయ చైతన్య తీసుకువచ్చే విధంగా సామాజిక సేవలు అందించారు. తన దళిత వర్గాల చైతన్యానికి ప్రాధాన్యతనిస్తూ "ఎడ్యుకేట్, ఎజిటేట్, అండ్ ఆర్గనైజ్" అనే నినాదాలతో అవగాహన కల్పించారు. వెనుకబడిన వర్గాలకు దేవాలయాల కన్న విద్యాలయాల అవసరం ఉందని నినదించారు. సమసమాజ స్థాపనకు, దురాచారాల విముక్తికి అన్ని వర్గాల ప్రజలకు విధిగా విద్య అందాలని సూచించారు. 1926లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా, 1935–37 మధ్య రెండేళ్ల ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపల్‌గా కూడా పని చేశారు.

రిజర్వ్ బ్యాంక్ఆఫ్ ఇండియా(1935) ఏర్పాటులో ప్రముఖ పాత్రను వహించిన అంబేద్కర్ స్వతంత్ర భారతంలో నెహ్రూ నాయకత్వంలోకి కేబినెట్‌లో తొలి న్యాయశాఖ మంత్రిగా (15 ఆగష్టు 1947 – 06 అక్టోబర్ 1951) సేవలందించిన అంబేద్కర్ అనంతరం "హిందూ కోడ్ బిల్"కు వ్యతిరేకంగా 1951లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. భారత రాజ్యాంగ రచనకు నియమించిబడిన కమిటీకి చైర్మన్‌గా ప్రధాన భూమికను (29 ఆగష్టు 1947– 24 జనవరి 1950) నిర్వహించి రాజ్యాంగ శిల్పిగా పేరుగాంచారు. లోకసభ ఎన్నికల్లో ఓటమి చవిచూచినప్పటికీ రాజ్యసభ సభ్యుడిగా నియమించబడి తుది శ్వాస విడిచే వరకు (06 డిసెంబర్ 1956) సేవలు అందించారు. అంబేద్కర్ మరణానంతరం 1990లో భారత రత్న పురస్కారాన్ని ప్రకటించారు. అంబేద్కర్ అభిమానులు తనను "జై భీమ్", "బాబాసాహెబ్(గౌరవ తండ్రి)", భారత రాజ్యాంగ పితామహుడు(ఫాదర్ ఆఫ్ ఇండియన్ కానిస్టిట్యూషన్) అంటూ గౌరవించడం చూస్తున్నాం. ప్రపంచంలోనే 125 అడుగుల అతి పెద్ద అంబేద్కర్‌విగ్రహాన్ని హైదరాబాదులో నిర్మించడం దాదాపు పూర్తి కావడం జరిగింది. తెలంగాణలోని సార్వత్రిక విశ్వవిద్యాలయానికి డా: బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీగా నామకరణం చేయడం సముచితంగా ఉన్నది. కులం పేరుతో అణగదొక్కబడిన వర్గాలకు కులం ప్రాతిపదికన విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ నిమ్న వర్గ పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారు. కొన్ని సంవత్సరాలకు మాత్రమే ఉద్దేశించిన రిజర్వేషన్లను రాజకీయ వ్యవస్థలు పెంచి పోషిస్తూ అధికారంలోకి రావడానికి కుటిల నాటకాలు ఆడడం, మరికొన్ని వర్గాలను చేర్చడం, 50 శాతానికి మించి పోవడంతో ప్రతిభ కలిగిన ఇతర పేద యువతీయువకులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని చూస్తున్నాం. నేడు కులం ప్రాతిపదికన కాకుండాఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్యమాలు ప్రారంభం కావడం వింటున్నాం.

# ప్రజల మనిషి శ్రీపాద రావు

## దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 – ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు.

1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు.

1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్యెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం ఫై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజక వర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి – విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదవికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ ఫై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సబ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు . ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పు ను ఒప్పుకునారు.

# సిస్టర్స్ వర్సెస్ బ్రదర్

కడప, ఏప్రిల్ 12, కడప జిల్లాలో వైఎస్ కుటుంబంలో అక్కా చెల్లెళ్లు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఇద్దరూ కలసి రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. నిన్నటి నుంచి కడప జిల్లాలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రోడ్ షోలు, బహిరంగ సభల్లో వైఎస్ షర్మిలతో పాటు.. వైఎస్ సునీత కూడా పాల్గొంటున్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను తమ ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. వైఎస్ వివేకాను హత్య చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారంటూ వాళ్లు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. విరుచుకుపడుతున్నారు. వైఎస్ సిస్టర్స్ ప్రచారంతో వైసీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నప్పటికీ వారు మాత్రం తాము ఆరోపణలు చేస్తూనే ముందుకు సాగుతున్నారు. ఎన్నికల వేళ ఫ్యాన్ పార్టీలో గందరగోళం నిందితులకు అండగా... 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే ఐదేళ్ల పాటు నిందితులెవరో తేల్చలేకపోయారంటూ వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఎవరో తెలిసినా వారికి అండగా నిలబడుతూ న్యాయాన్ని అందకుండా చేస్తున్నారని ఇద్దరూ చెబుతూ వస్తున్నారు. తమ అన్న అధికారంలో ఉన్నప్పటికీ న్యాయం చేయలేకపోతున్నారని, నిందితుల పక్షాన నిలబడి తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఎలుగెత్తి చాటుతున్నారు. ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలంటూ వారు అభ్యర్థిస్తున్నారు. అలాగే కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా ఓడించి వైఎస్ వివేకానందరెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలంటూ వారు ప్రజలను కోరుతూ వెళుతున్నారు. న్యాయయాత్ర పేరిట వీరు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్ కు ఓటు బ్యాంకు లేకపోయినప్పటికీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంత జిల్లాలో ఈ ఇద్దరి అక్కా చెల్లెళ్ల పర్యటన.. అదీ జగన్ కు వ్యతిరేకంగా సాగుతున్న యాత్రకు ప్రజలు బాగానే వస్తున్నారు. కానీ అక్కడ కాంగ్రెస్ కు సరైన కార్యకర్తలు లేరు. పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లు కూడా దొరకని పరిస్థి?తి ఉండే అవకాశముందన్న నేపథ్యంలో విపక్షాల సహకారం వీరికి ఉందన్నది అధికార వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణ. టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పినట్లే షర్మిల నడుచుకుంటున్నారని, సునీత కూడా చంద్రబాబు ట్రాప్ లో పడిపోయారంటూ వైసీపీ నేతలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. అయినా ఈ అక్కా చెల్లెళ్లను చూడటం కోసం జనం మాత్రం బాగానే వస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ నలుగురు.. గుడ్ బై

కర్నూలు, ఏప్రిల్ 12 కర్నూలు జిల్లాలో టీడీపీకి భారీ షాక్ తగిలే అవకాశం ఉంది. మూడు నాలుగు నియోజకవర్గాల్లో టీడీపీకి గడ్డు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. జిల్లాలో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ నలుగురు నేతలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. డోన్, పత్తికొండ టికెట్ ఆశించిన కేఈ ప్రభాకర్.. మంత్రాలయం టికెట్ ఆశించిన తిక్కారెడ్డితో పాటు ఆలూరు టికెట్ ఆశించిన వైకుంఠం మల్లికార్జున చౌదరి, పత్తికొండ టికెట్ ఆశావహురాలు మసాలా పద్మజ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోందిపార్టీ అధినేత చంద్రబాబు తమను పట్టించుకోవడం లేదని నేతల్లో అసంతృప్తి నెలకొంది. దీంతో ఈ నలుగురు టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని తిక్కారెడ్డిపై కేడర్ ఒత్తిడి చేస్తోంది. దీంతో రెండు మూడు రోజుల్లో తిక్కారెడ్డి కార్యచరణ ప్రకటించనున్నారు. మరోవైపు ఇప్పటికే కేఈ ప్రభాకర్ వైసీపీ అధిష్టానంతో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి అసంతృప్త నేతలతో టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కర్నూలు టీడీపీలో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. మంత్రాలయం, ఆలూరు, ఆదోనీ, కర్నూలులో అసంతృప్తి భగ్గుమంది. మాజీ ఎమ్మెల్సీలు టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. మంత్రాలయం నియోజకవర్గంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జి తిక్కారెడ్డి అసంతృప్తితో రగిలిపోతున్నారు. పదేళ్ల పాటు తాను నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉన్నానని, తాను గెలిచే అవకాశం ఉన్నప్పటికీ టీడీపీ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మొండి చేయి చూపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుతిక్కారెడ్డి కచ్చితంగా ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని కేడర్ తీవ్రమైన ఒత్తిడి చేస్తోంది. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో తాను, తన కుటుంబ సభ్యులు పోటీ చేయాలని తిక్కారెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. టీడీపీ తనను మోసం చేసిందని, చంద్రబాబు తనను కనీసం పట్టించుకోలేదని తిక్కారెడ్డి ఆవేదన చెందుతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో మసాల పద్మజా టీడీపీకి రాజీనామా చేసే అవకాశం ఉంది. మసాల పద్మజా ఎమ్మెల్సీగా పని చేశారు, టీడీపీ నేతగా ఉన్నారు. ఇక ఆదోనీ నియోజకర్గంలోనూ అదే అసంతృప్తి నెలకొని ఉంది.

# హిందూపురంలో టీడీపీకి గట్టి పోటీ...

అనంతపురం, ఏప్రిల్ 12 చరిత్ర సృష్టించాలన్నా మేమే.. చరిత్ర తిరగరాయాలన్నా మేమే? నందమూరి నటసింహం ఫేమస్ డైలాగ్ ఇది? సినిమాల్లో సూపర్ హిట్ అయిన డైలాగ్‌తో రాజకీయాల్లోనూ వర్కౌట్ చేయాలనుకుంటున్నారు బాలయ్య. ఓటమంటే తెలియని హిందూపురంలో మూడోసారి గెలిచి హాట్రిక్ కొట్టాలనుకుంటున్న బాలయ్యకు చెక్ చెప్పేందుకు భారీ స్కెచ్చే వేసింది వైసీపీ.నాలుగు దశాబ్దాలుగా ఇతర పార్టీ జెండా ఎగరని చోట తొలిసారి విజయం సాధించి టీడీపీకి షాక్ ఇవ్వాలనుకుంటోంది. రాయలసీమకే పెద్ద దిక్కైన పెద్దిరెడ్డిని రంగంలోకి దింపింది. వైరిపక్షాలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో హిందూపురం ఎన్నిక హోరాహోరీగా మారింది. ఇంతకీ ఏ పార్టీ ఎత్తుగడ ఏంటి?రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గం పేరు చెబితే గుర్తొచ్చేది రెండే రెండు. ఒకటి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, రెండోది తెలుగుదేశం పార్టీ. టీడీపీ అంటే హిందూపురం.. హిందూపురం అంటే టీడీపీ అన్నట్లు ప్రజల మదిలో సుస్థిరమైపోయింది ఆ నియోజకవర్గం. 1983లో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఆ నియోజకవర్గంలో మరోపార్టీ జెండా ఎగరలేదు. అంతేకాదు టీడీపీ వ్యవస్థాపకుడు, అన్న ఎన్టీఆర్ వరుసగా మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తదనంతరం ఎన్టీఆర్ వారసుడిగా హరికృష్ణ, ఈయన తర్వాత మరో కుమారుడు బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బాలకృష్ణ హాట్రిక్ ప్రయత్నాల్లో ఉన్నారు.టీడీపీకి కంచుకోటగా మారిన హిందూపురంపై అధికార వైసీపీ భారీ స్కెచ్ రెడీ చేసింది. నాలుగు దశాబ్దాల టీడీపీ రికార్డును ఈ సారి బ్రేక్ చేసేందుకు పకడ్బందీ పావులు కదుపుతోంది. ఇన్నేళ్లుగా టీడీపీ గెలుస్తుందంటే దానికి ఆ పార్టీ బలంకన్నా.. ప్రత్యర్థుల మధ్య ఐక్యత లోపించడమే ప్రధాన కారణంగా గుర్తించిన వైసీపీ.. ఈ సారి హిందూపురంలో టీడీపీ వ్యతిరేకులు అందరినీ ఒకేతోవలో పెట్టేలా పావులు కదుపుతోంది. కొంతవరకు ఆ ప్రయత్నాల్లో సక్సెస్ అయింది. దీనికి కారణం వైసీపీలో నెంబర్ టూ లీడర్, సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని అంటున్నారు. హిందూపురంలో గెలవాలన్న ఏకైక టార్గెట్‌గా పెట్టుకున్న సీఎం జగన్.. ఈ సారి కురవ సామాజిక వర్గానికి చెందిన మహిళా నేత దీపికను అభ్యర్థిగా ప్రకటించారు. దీపికను గెలిపించే బాధ్యతను పెద్దిరెడ్డికి అప్పగించారు సీఎం జగన్.ఎన్టీఆర్ వారసుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన బాలకృష్ణ 2014లో హిందూపురంలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సెంటిమెంట్ ప్రకారం తన తండ్రి, సోదరుడి మార్గంలోనే హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో గెలిచిన బాలయ్య.. 2019 ఎన్నికల్లో కూడా మరోసారి జయకేతనం ఎగరేశారు. ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధినేత జగన్ వేవ్ ఉన్నప్పటికీ హిందూపురంలో మాత్రం.. బాలయ్య హవానే కనిపించింది. అంతేకాదు 2014 కంటే ఎక్కువ మెజార్టీ తెచ్చుకున్నారు బాలయ్య. అందుకే ఈసారి వైసీపీ అధిష్టానం వ్యూహం మార్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూపురంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో ఏడాది క్రితం నుంచి పక్కా వ్యూహంతో ముందుకు కదులుతోంది.హిందూపురంలో బాలయ్య ప్రత్యర్థులుగా 2014లో నవీన్ నిశ్చల్, 2019లో మైనార్టీ నేత ఇక్బాల్ పోటీ చేశారు. ఐతే ఈ ఇద్దరికి నియోజకవర్గంలో ఇతర నేతలతో సఖ్యత లేకపోవడం వల్ల బాలయ్యపై విజయం సాధించలేకపోయారు. దీంతో ఈ సారి ఈ ఇద్దరినీ కాదని కురవ సామాజిక వర్గానికి చెందిన దీపికను బరిలోకి దించింది వైసీపీ. ఇప్పటివరకు నవీన్ నిశ్చల్, ఇక్బాల్, చౌళూరు రామకృష్ణారెడ్డి వర్గాల మధ్య విభేదాలు ఉండేవి. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య, ఇక్బాల్ రాజీనామాతో ఇప్పుడు అంతా దీపిక వెనుక నడుస్తున్నారు. ఇలా హిందూపురంలో కేడర్ అంతా ఒకే గూటికి చేరడానికి తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి హిందూపురం బాధ్యతలు అప్పగించడం, ఆయన ఓ వారంపాటు నియోజకవర్గంలో తిష్ఠవేసి మొత్తం సెట్ చేయడంతో ప్రస్తుతానికి పార్టీ ఏకతాటిపై నడుస్తున్నట్లు కనిపిస్తోంది.హిందూపురంలో గెలుపు బాధ్యతలు తీసుకున్న రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి టార్గెట్ టీడీపీ అంటూ పావులు కదుపుతున్నారు. ఆయన ప్రయత్నాలన్నీ మంచి ఫలితాలివ్వడంతో ప్రస్తుతం నవీన్ నిశ్చల్, చౌళూరు వర్గీయులు దీపికకు మద్దతు పలుకున్నారు. వాస్తవానికి వైసీపీలో వర్గ విభేదాల వల్లే టీడీపీ విజయాలకు కారణమనే విశ్లేషణలు ఉన్నాయి. అందుకే ఈసారి అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తర్వాత బాలకృష్ణకు పక్కా స్కెచ్ వేయాలని నిర్ణయించారు. పార్టీ నేతల అండదండలు లభిస్తుండటం, నియోజకవర్గంలో తన సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల ఈ సారి పసుపు కోటను బద్ధలు కొడతానని అంటున్నారు దీపిక. బాలయ్యపై తీవ్ర విమర్శలు ఎక్కుపెడుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.హిందూపురం ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన బాలకృష్ణ.. పార్టీ ఓటు బ్యాంకుపై ధీమాతో మూడోసారి గెలుపుపై నమ్మకంగా కనిపిస్తున్నారు. ఆయన హయాంలో నియోజకవర్గంలో చేసిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్లస్ అవుతాయనే విశ్లేషణలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా సమయంలో వ్యక్తిగతంగా బాలయ్య చేసిన సాయం ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకువచ్చింది. తాగునీటి సమస్య పరిష్కారం, ఆసుపత్రి నిర్మాణం వంటివి బాలకృష్ణకు మంచి పేరు తెచ్చి పెట్టాయని చెబుతున్నారు. అయితే ఆయనకు అంతకుమించిన మైనస్లు ఉన్నాయంటున్నారు. రెండు నెలలకో మూడు నెలలకు ఒకసారి చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తుంటారని.. కార్యకర్తలకు సంబంధించిన శుభకార్యాలు ఉంటేనే కనిపిస్తారనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా బాలయ్యను నేరుగా కలిసే అవకాశం లభించడం లేదని, పీఏల పాలనపై ప్రజలు విరక్తిగా ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదే సమయంలో వైసిపి అభ్యర్థి కురుబ దీపికకు కొన్ని సానుకూల, ప్రతికూల అంశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ క్యాడర్ అంతా ఏకతాటిపై ఉండటం ఆమెకు ప్లస్‌గా చెబుతున్నారు. ఇదే సమయంలో హిందూపురంలో టీడీపీని ఓడించేంత శక్తిని ఆమె సాధించారా? అనే సందేహం వెంటాడుతోంది. ఏదిఏమైనా హిందూపురంలో తొలిసారి గట్టిపోటీని ఎదుర్కొంటోంది టీడీపీ. నాలుగు దశాబ్దాల కంచుకోటను కాపాడుకోడానికి శక్తివంచన లేకుండా కష్టపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి వ్యూహం ప్రకారం నడుస్తున్న వైసీపీ.. హిందూపురంలో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సివుంది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ (ఐజి) ఎం.శ్రీనివాస్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 : యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ (ఐజి)ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు,సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పొలిటికల్ గ్రౌండ్ కష్టమేనా

గుంటూరు, ఏప్రిల్ 12,ఎన్నికల ముందు వరకూ హడావిడి చేసిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఎన్నికలు సమీపించే సమయంలో కనిపించకుండా వెళ్లిపోయాడు. అంబటి రాయుడు అసలు రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకున్నాడు? ఎందుకు ఆగిపోయాడు? ఇది మనకు పడదు అని భావించాడా? ఏపీ రాజకీయాలపై విసుగుచెంది వెళ్లిపోయాడా? అన్నది మాత్రం తెలియరాలేదు. కానీ అంబటి రాయుడు ఊసే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో వినిపించడం లేదు. ఆయన అలా వచ్చి అలా వెళ్లిపోయాడు. క్రికెట్ లో వచ్చి తొలి బంతికే డక్ అవుట్ అయినట్లు రాయుడు కూడా రాజకీయాల్లో తొలి సీజన్ కే చాపచుట్టేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఎన్నికల వేళ ఫ్యాన్ పార్టీలో గందరగోళం వైసీపీలో చేరి... అంబటి రాయుడు అన్ని ఫార్మాట్లకు గుడ్ బై చెప్పాడు. చివరకు ఐపీఎల్ కు కూడా తాను గుడ్ బై చెప్పినట్లు ప్రకటించి వైసీపీ అధినేత జగన్ ను కలిశాడు. వైసీపీలో చేరిపోయారు. గుంటూరు ప్రాంతంలో ఆయన పర్యటించాడు. దీంతో గుంటూరు పార్లమెంటు నియోజవకర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని భావించారు. గుంటూరులో దాదాపు రెండు నెలల పాటు అన్ని వీధులు తిరిగాడు. అందిరతో మమేకమయ్యారు. రాయుడు అలా జనంలో తిరగడాన్ని చూసిన వారు ఇక రాజకీయాల్లోనూ రఫ్ ఆడిస్తారనుకున్నారు. కానీ ఉన్నట్లుండి తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇంతలోనే ఏమైందన్న సందేహాలు ప్రతి ఒక్కరికీ కలిగాయి. అయితే దుబాయ్ లో జరిగే ఇంటర్నేషనల్ లీగ్‌లో ఆడేందుకే తాను రాజీనామా చేశానంటూ రాయుడు ట్వీట్ చేసి కొంత వరకూ అనుమానాలకు తెరదించేశాడు. మరోసారి బ్యాట్ చేతపట్టాలంటే రాజకీయంలో ఉండకూడదని అనుకున్న రాయుడు ఆ నిర్ణయం తీసుకున్నారని అందరూ సర్ది చెప్పుకున్నారు. కానీ ఉన్నట్లుండి ఒకరోజు జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యాడు. దాదాపు మూడు గంటల పాటు పవన్ తో రాయుడు లంచ్ మీటింగ్ లో పాల్గొన్నాడు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించారంటూ కథనాలు ప్రచురితమయ్యాయి. రాయుడు జనసేన తరుపున మచిలీపట్నం నుంచి పోటీ చేస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఏపీలో రాయుడును చూడటం అదే చివరి సారి. అప్పటి నుంచి రాయుడు కనిపించడం లేదు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయింది. అభ్యర్థులు కూడా ఖరారయ్యారు. కానీ రాయుడు అడ్రస్ మాత్రం లేకుండా పోయింది. అసలు రాయుడు ఎందుకు వచ్చినట్లు? ఎందుకు వెళ్లినట్లు? ఇటు వైసీపీ అటు జనసేనతో ఎందుకు సమాలోచనలు జరిపినట్లు? ఐపీఎల్ లో జట్లు మారినట్లు ఇలా పార్టీలు మారితే వర్క్ అవుట్ అవుతుందని భావించాడా? లేదా? పాలిటిక్స్ తనకు వర్క్ అవుట్ కాదని కిట్ ను సర్దుకుని వెళ్లిపోయాడా? అన్న చర్చ రాయుడు అభిమానుల్లో జరుగుతుంది. మొత్తం మీద రాయుడు మాత్రం క్రికెట్ గేమ్ తరహాలోనే రాజకీయ మైదానంలోకి అలా వచ్చి అలా వెళ్లిపోయాడన్న కామెంట్స్ మాత్రం బాగానే వినిపిస్తున్నాయి.

# రెబల్స్ గా... టీడీపీ నేతలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 12 సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీలో అసమ్మతి సెగ తారాస్థాయికి చేరింది. ఆయా నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించి భంగపడ్డ నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకొనిఉన్న మాకు టికెట్ ఇవ్వకుండా కొత్తవారికి ఇస్తే మేమెలా ఊరుకుంటాం. రెబల్ అభ్యర్థిగా బరిలోకిదిగి తమ సత్తా చూపుతామని పార్టీ అధిష్టానానికి కొందరు నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీని అసమ్మతి నేతల భయం వెంటాడుతోంది.పాడేరు నియోజకవర్గంలో టికెట్ విషయంలో టీడీపీ అధిష్టానం షాక్ ఇవ్వడంతో ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కీలక నిర్ణయం తీసుకున్నారు. అనుచరులతో భేటీ అయిన ఆమె.. రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అరకులో మరో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సివేరి అబ్రహం సిద్ధమవుతున్నారు. అరకు నుంచి ఆయన టికెట్ ఆశించినప్పటికీ.. అధిష్టానం మొండిచేయి చూపింది. దీంతో రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.మరోవైపు మాడుగుల నియోజకవర్గం టీడీపీ సీటుపై ఉత్కంఠ నెలకొంది. ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పైలా ప్రసాద్ పేరును అధిష్టానం ప్రకటించింది. అయితే, ఆయన అభ్యర్థిత్వంపై స్థానిక టీడీపీ నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థిని మార్చాలని టీడీపీ అధిష్టానంను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే హైకమాండ్ వైఖరితో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.పైలాకు వ్యతిరేకంగా రామానాయుడు వర్గం ర్యాలీలు, నిరసనలు చేస్తుంది. పైలా ప్రసాద్ పై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న క్రమంలో అధిష్టానం సైతం అభ్యర్థి మార్పు దిశగా ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో మధ్యే మార్గంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పేరు తెరపైకి వచ్చింది. అయితే, మాడుగుల వెళ్లేందుకు బండారు సిద్ధంగా లేరని తెలుస్తోంది. పెందుర్తిలో అవమానించి.. మాడుగులలో అవకాశంపై మాజీ మంత్రి ఆసక్తి చూపడం లేదని సమాచారం. క్రియాశీల కార్యకర్తగా మాత్రమే మిగిలిపోతానని ఇప్పటికే ఆయన బహిరంగ ప్రకటన చేశారు. దీంతో మాడుగుల టీడీపీ సీటుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# తిరుపతిలో అభ్యర్థుల చుట్టూ ఉద్యోగులు

తిరుపతి, ఏప్రిల్ 12 రాష్ట్రంలో ఎన్నికలు వేడి ప్రారంభమైంది. ఇప్పటికే అన్ని పార్టీల నాయకులు వారి స్థాయిలో ప్రచారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఉద్యోగులు ప్రచారంలో పాల్గొని సస్పెండ్ అవుతున్నారు. రాజకీయం అనేది ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించదు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే వారి పై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది.ఎన్నికల నియమావళి తెలిసి కొందరు నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఓ పార్టీ కి పని చేస్తున్నారు. పార్టీ ప్రచారం తో పాటు వారి పనులు వీరే భుజాన వేసుకుని చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారం, వారి సమాచారం గ్రూప్ లో పంపి ఇలా విచారణ ఎదుర్కొంటున్న వారు కొందరైతే.. సస్పెండ్ గురై ఇంట్లో ఉన్న వారు మరికొందరు. తెలిసి చేస్తున్న వారితో పాటు తెలియక జరిగి ఇబ్బందులు పడుతున్నారు వారు కూడా ఉన్నారు. రాజకీయ నాయకులు వారి అవసరం కోసం ప్రభుత్వ ఉద్యోగులను వాడుకుంటుంటే.. పదవులు వచ్చాక మీకు ఏం కాకుండా చేస్తామని హామీలు ఇచ్చిన వారు ఉన్నారు. పదవి రాకపోతే వారి పరిస్థితి ఏంటనేది గుర్తించడం లేదు ఉద్యోగులు.ప్రభుత్వ ఉద్యోగి, అనుబంధ శాఖల ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్న, పార్టీ కార్యక్రమాలలో ఉన్న, సామాజిక మాధ్యమాలతో పాటు వ్యక్తి గతంగా ప్రచారం చేసిన అందుకు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ లేదా ఆయా జిల్లాల డీఈవో ( జిల్లా ఎన్నికల అధికారి) నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ దీనిపై విచారణ చేస్తుంది. సాక్షాదారాలు పరిశీలించిన తరువాత అది నిజమైతే జిల్లా ఎన్నికల అధికారికి లేదా స్థానిక ఆర్వో కు నివేదిక ఇస్తారు. ఇటీవల కాలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వచ్చే నాయకులు ఉద్యోగి ఇంటికి వచ్చి మాట్లాడిన, ప్రచారం చేసిన గిట్టని వారు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై విచారణ కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారు. ఉద్యోగి నుంచి సైతం వివరణ తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటికే చాలా విభాగాల ఉద్యోగులు సస్పెండ్ కు గురైయ్యారు. అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఉద్యోగులే బలవ్వక తప్పదని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థుల ఇంట్లోని వారు ప్రభుత్వ, అనుబంధ శాఖల ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం వారు ప్రచారం చేయలేకపోతున్న... వారి వర్గాలకు సంబంధించిన రహస్యంగా సమావేశాలు, విందు పార్టీలు ఇస్తున్నారు. ఇలాంటి వాటిపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# ఏపీకి మజ్లీస్ దూరమేనా

కర్నూలు, ఏప్రిల్ 12, తెలంగాణలో పుట్టిన ఎంఐఎం పార్టీ అన్ని రాష్ట్రాలకు విస్తరించేలా ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. అందులో కొంత సక్సెస్ అయ్యారు. మిగిలిన ప్రాంతీయ పార్టీల కంటే బెటర్ గానే కొన్ని రాష్ట్రాల్లో పార్టీ గుర్తు పై అభ్యర్థులు గెలిచేలా కూడా ఆయన శ్రమించారు. తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో పాటు బీహార్ లోనూ కొన్ని స్థానాల్లో ఎంఐఎం గెలిచింది. ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ ఎన్నికలలోనూ పోటీ చేసింది. చివరకు తమిళనాడు, కర్ణాటకల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులను ఒవైసీ నిలబెట్టి మరీ అక్కడ పార్టీ జెండా ఎగరుతుందని ఆశించారు. ఇలా అన్ని రాష్ట్రాలకు తన పార్టీని విస్తరించాలన్న కసి ఒవైసీలో కళ్లలో కనిపించేది. అయితే ఎంఐఎం అధినేత ఒవైసీపై ఈ పరిస్థితుల్లో ఆరోపణలు కూడా వినిపించాయి. బీజేపీని గెలిపించడానికే ఒవైసీ పోటీ చేయించుస్తున్నారని కాంగ్రెస్ నేతలు పదే పదే విమర్శించేవారు. యూపీ, బీహార్, గుజరాత్, మహారాష్ట్రలలో పోటీ చేసినప్పుడు ఇవే ఆరోపణలు కాంగ్రెస్ నుంచి వినిపించాయి. కానీ అందుకు ఒవైసీ సమాధానం ఒక్కటే. నా పతంగి ఎక్కడైనా ఎగురుతుంది. నన్ను ఆపేదెవరు? నా పార్టీని విస్తరించడం కోసమే నేను పోటీ చేస్తున్నానంటూ ఆయన సమాధానమిచ్చేవారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దానితో సాన్నిహిత్యం మొదలు పెట్టారు. ఇప్పుడు హస్తంతో భాయి.. భాయి అంటూ కలసి నడుస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో... ఇప్పుడు లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే అక్కడ పోటీ చేస్తానని మాత్రం ఒవైసీ ఇప్పటి వరకూ ప్రకటించలేదు. గతంలో కర్నూలు, కడప, గుంటూరు వంటి స్థానాల్లో పోటీ చేసిన ఎంఐఎం ఈసారి ఆ ప్రయత్నమూ చేయడం లేదు. ఏపీ ఎన్నికలకు ఒవైసీ దూరంగా ఉంటున్నట్లే కనపడుతుంది. ఏపీ వైపు చూసేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇటు తెలంగాణలో కాంగ్రెస్ తో సఖ్యత ఉన్న నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ ఏపీలోనూ దానికి మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలాంటి ప్రకటన ఇప్పటి వరకూ అసదుద్దీన్ నోటి నుంచి వెలువడకపోవడంతో అది కూడా జరగదని అంటున్నారు. దీనికి కారణం కూడా లేకపోలేదు. వైఎస్ జగన్ కు ఒవైసీ అత్యంత ఆప్తుడంటారు. గతంలో కేసీఆర్ కు కూడా ఒవైసీ మంచి మిత్రుడే. అయితే బీఆర్ఎస్ ఓటమి పాలయిన తర్వాత మాత్రం ఆ పార్టీ వైపు చూడటం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చెట్టాపట్టాలేసుకుని ఒవైసీ బ్రదర్స్ తిరుగుతున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించారు. అక్కడ షర్మిల పీ?సీ?సీ చీఫ్ గా ఉండటంతో ఆయన విశాఖ వెళ్లి మరీ మద్దతిచ్చి వచ్చారు. మరోసారి ఎన్నికల ప్రచారానికి వెళ్లే అవకాశముంది. అదే సమయంలో ఒవైసీ మాత్రం ఏపీ టూర్ వేస్తారా? లేదా? అన్నది మాత్రం తేలలేదు. ఇప్పుడు ఒవైసీ భాయ్ నిర్ణయం ఎలా ఉంటుందో మరి చూడాలి.

## తంబళ్ల పల్లిలో కొత్త అభ్యర్థేనా

తిరుపతి, ఏప్రిల్ 12,ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం తంబళ్లపల్లె. ప్రస్తుతం ఇది వైసీపీ కీలక నాయకు డు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి చేతుల్లో ఉంది. అయితే. ఈ జిల్లాపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్యాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ఉన్న చంద్రబాబు.. ప్రతి సీటు విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గంపై మరింత ఎక్కువగా దృష్టి పెట్టారు. బలమైన నాయకుడిగా కనిపించిన.. ప్రముఖ కాంట్రాక్టర్ దాసరిపల్లె జయచంద్రారెడ్డికి తొలి జాబితాలోనే టికెట్ కన్ఫర్మ్ చేశారు అయితే.. తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బీసీ నేత శంకర్ యాదవ్ ఉన్నారు. తొలుత ఈయనకే టికెట్ ఇవ్వాలని అనుకున్నా.. ఆర్థిక బలాబలాల నేపథ్యంలో జయచంద్రారెడ్డి వైపే చంద్రబాబు మొగ్గు చూపారు. అయితే.. ఇప్పుడు ఈ ఈక్వేషన్ సరికాదనే వాదన బలంగా వినిస్తుండడం గమనార్హం. చంద్రబాబు అనుకున్న స్థాయిలో జయచంద్రారెడ్డి ఆర్థికంగా ఇక్కడ ఖర్చు పెట్టకపోవడం గమనార్హం. దీనికి తోడు ఎంత మంది రెడ్లు బరిలో ఉన్నా.. పెద్దిరెడ్డి వర్గం ముందు.. వారు నిలబడగలిగే పరిస్థితి లేకపోవడంతో.. జయను మార్చాలంటూ.. టీడీపీలోనే చర్చ సాగుతోంది. ఇదే విషయాన్ని పార్టీ క్షేత్రస్థాయిలో నాయకులు కూడా తేల్చి చెప్పారు. దీనిపై గత వారం నుంచి పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పోరు సాగుతోంది. పైగా.. జిల్లాలో యాదవ కమ్యూనిటీ కూడా.. తమకు ప్రాధాన్యం దక్కాలని కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇదే సామాజిక వర్గానికి చెందిన టీడీపీ ఇన్‌చార్జ్, శంకర్ యాదవ్‌ను ఇక్కడ నిలబెట్టాలన్నది టీడీపీ క్షేత్రస్థాయి నాయకులు చేస్తున్న ప్రధాన డిమాండ్.దీంతో ఇప్పుడు ఈ వ్యవహారం.. చంద్రబాబు కోర్టుకు చేరింది. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ౦అయితే.. ఆర్థికంగా తంబళ్లపల్లెలో నిలదొక్కుకుని.. వైసీపీ అభ్యర్థిని ఓడించే సత్తా ఉన్న నాయకుడు కోసం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. ఇంచార్జ్‌శంకర్ యాదవ్‌కు ఇవ్వాలనేది స్థానిక టీడీపీ నాయకుల డిమాండ్. కానీ, ఇటు సామాజిక వర్గం పరంగానే కాకుండా.. పెద్దిరెడ్డి వంటిబలమైన వర్గాన్ని ఢీకొట్టే స్థాయిలో ఉండే నాయకుడి కోసం చంద్రబాబు ప్రయత్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎలా చూసుకున్నా.. తంబళ్ల పల్లెలో మార్పు తప్పదనే సంకేతాలు వస్తున్నాయి. మరి ఎవరికి అవకాశం చిక్కుతుందో చూడాలి

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు

## -ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత -నేడు ఆయన జయంతి



ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు.

న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు.1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్ధతుతో పదవి నదిష్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.

1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది.

ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్తురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చీస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అయన మరణించిన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

# మళ్లీ తెరపైకి ఈవీఎంలు...

ఈవిఎంల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. దేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన 1982 నుంచి వివాదాలు కొనసాగుతూనే వున్నాయి. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన నోటీసుపై మరోసారి ఈవిఎంల పని తీరుపై చర్చను లేవదీసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇవిఎంలకు అనుబంధంగా ఉన్న వివిప్యాట్‌ల స్లిప్‌లను కూడా సమాంతరంగా లెక్కించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మే నెలలో జరగబోయే విచారణకు ముందు ఇసి తన నిర్ణయాన్ని ప్రకటించాలని సుప్రీంకోర్టు ఏప్రిల్ 1న జారీ చేసిన నోటీసులో పేర్కొన్నది.అయితే ఇప్పటి దాకా కేంద్రం గాని, ఎన్నికల సంఘం గాని వివిప్యాట్‌లను కూడా ఇవిఎంలతో పాటు లెక్కిస్తామని ప్రకటించలేదు. దీనిపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆదేశానుసారమే ఎన్నికల సంఘం నడుచుకుంటున్నదని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన పిటిషనర్ ఆరోపిస్తున్నారు. ఇప్పటి దాకా ఇవిఎంలో బ్లూ బటన్‌తో నొక్కిన ఓట్లను ఎలక్ట్రానిక్‌గా లెక్కిస్తున్నారు. ఇందులో పారదర్శకత, జవాబుదారీతనం లేదని పిటిషనర్‌తో పాటు పలు పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇవిఎంతో పాటు వివిప్యాట్‌లో సీల్డ్ బాక్స్‌లో పడిన అన్ని ఓట్లను ప్రత్యక్షంగా లెక్కించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇప్పటి దాకా ఇవిఎంలో నమోదైన మొత్తం ఓట్లను కాకుండా ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ర్యాండమ్‌గా 5 శాతం ఓట్లనే నేరుగా లెక్కిస్తున్నారు.ఈవిఎంలలో గోల్‌మాల్ జరిగే అవకాశముందని 21 రాజకీయ పార్టీలు వాదిస్తున్నాయి. ఇవిఎంలను హ్యాక్ చేసి తమకు అనుకూలంగా తీర్పును మలుచుకునే అవకాశాలు ఉన్నందున వివిప్యాట్‌లను కూడా లెక్కిస్తే అనుమానాలు తీరుతాయని పార్టీలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కేరళలోని పరూర్ అనే ప్రాంతంలో తొలిసారిగా ఇవిఎం మిషన్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అంతకు ముందు బ్యాలెట్లతోనే ఎన్నికలు జరిగేవి. దీని వల్ల ఖర్చుతో పాటు కౌంటింగ్ కూడా కష్టతరమవుతుందని, దీనికి బదులు ఓటర్లకు సౌలభ్యం, ప్రభుత్వానికి తక్కువ వ్యయంతో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయవచ్చనే భావనతో ఎన్నికల సంఘం ఇవిఎంలను ప్రవేశపెట్టింది. అయితే బాగా అభివృద్ధి చెందిన అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లోనే పూర్తి స్థాయిలో కాకుండా 70 శాతం దాకా బ్యాలట్లతోనే పోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే ఇవిఎంలతో 100 శాతం పోలింగ్ జరుపుతున్నారని, వీటిని ఏదో ఒక దశలో మార్చే అవకాశముందని వివిధ రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇవిఎం అంటే దీనికి ఒక కంట్రోల్ యూనిట్, బ్యాలటింగ్ యూనిట్, దానికి అనుబంధంగా వివిప్యాట్ ఉంటుంది. ఒక ఓటర్ పోలింగ్ బూత్‌లోకి వెళ్ళిన తర్వాత ఇవిఎంపై బ్లూ బటన్‌ను నొక్కి తనకు నచ్చిన అభ్యర్థికి, పార్టీకి ఓటు వేయవచ్చు. పక్కనే వివిప్యాట్‌లో ఓటర్‌కి తాను ఏ పార్టీకి, అభ్యర్థికి ఓటు వేశానో 7 సెకన్ల పాటు దృశ్య రూపంలో కనిపిస్తుంది. ఆ తర్వాత ఆ వివిప్యాట్ స్లిప్ ఆటోమేటిక్‌గా ముద్రణ అయిన తర్వాత సీల్డ్ బాక్స్‌లోకి వెళు తుంది. అయితే ఇందులో పడిన అన్ని ఓట్లను ఎన్నికల సంఘం లెక్కించడం లేదు. ఇవిఎం బటన్ల ద్వారా నొక్కిన ఓట్లను లెక్కించి ర్యాండమ్‌గా ఓటర్ వేసిన ఓట్లు సరైనవా కాదా అని నిర్ధారించడానికి 5 శాతం మాత్రమే స్లిప్‌లను లెక్కిస్తున్నారు.ఈ యంత్రాలను ప్రభుత్వ రంగంలోని బిఇఎల్, ఇసిఐఎల్‌లు ఉత్పత్తి చేసి ఎన్నికల సంఘానికి సరఫరా చేస్తున్నాయి. విద్యుత్ అవసరం లేకుండా మారుమూల పల్లెల్లో కూడా బ్యాటరీతో నడిచే యంత్రాలలోని ఓట్లను తారుమారు చేస్తున్నారని, ముఖ్యంగా దేశంలో గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి సెలెక్టివ్‌గా ట్యాంపర్ చేస్తున్నదని సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌లో పార్టీలు, కొందరు పిటిషనర్లు ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో ఓటర్ తీర్పు తారుమారు కాకుండా ఉండాలంటే ఎలక్ట్రానిక్ రూపంలోనే కాకుండా వివిప్యాట్‌ల స్లిప్‌లను కూడా లెక్కించి బేరీజు వేస్తే తీర్పులో గోల్‌మాల్ జరిగే అవకాశం లేదనే పిటిషన్‌పై సుప్రీం కోర్టు మొత్తం పిటిషన్ పూర్వాపరాలను విచారించిన తర్వాత వివిప్యాట్‌లను కూడా లెక్కించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఇసి సుప్రీం కోర్టు ఆదేశంపై తమ నిర్ణయం ఏమిటి అనేది తెలియజేయాలి. నిజానికి ఇవిఎంలలో గోల్‌మాల్ లేదనుకుంటే కేంద్రం వివిప్యాట్‌ల లెక్కింపునకు ఇసికి ఆదేశాలు ఇవ్వాలి. కాని ఆదేశాలు ఇసికి అందుతాయా లేదా ఇసి నిర్ణయం బయటికి వస్తుందా లేదా అనే సందేహాలు సర్వత్రా నెలకొన్నాయి. ఇవిఎంలను ప్రవేశపెట్టిన నాటి నుంచి ఏదో ఒక వివాదం చుట్టుముడుతూనే ఉన్నా కేంద్రం, ఎన్నికల సంఘం ఇవిఎంలతోనే ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# బెంగళూరులో మూతపడిన వ్యాపారాలు




బెంగళూరు, ఏప్రిల్ 12, (న్యూస్ పల్స్)బెంగలూరులో నీటి ఎద్దడి మరింత తీవ్ర రూపం దాల్చింది. కర్ణాటక రాజధాని అయిన బెంగలూరులో నీటి కష్టాలు తప్పడం లేదు. తాగునీటి కొరత మొత్తం బెంగళూరు బిజినెస్ వ్యవస్థనే సమూలంగా మార్చేసింది. అనేక చిరు హోటళ్లు ఇప్పటికే నీటి కొరతతో మూత బడ్డాయి. పెద్ద పెద్ద హోటల్స్ లో టాయ్‌లెట్ కు వెళ్లాలన్నా టోకెన్ సిస్టమ్ పెడుతుండటం విశేషం. నీటి సమస్య తీవ్రతకు ఇంతకంటే ఉదాహరణ ఏం చెప్పాలి? అని అంటున్నారు బెంగళూరు వాసులు. ఇప్పటికే బెంగళూరు నగరంలో చాలా మంది తమ సొంతూళ్లకు బయలుదేరి వెళ్లారు. ఉన్నవాళ్లలో కొందరు నీళ్లను ఆచి తూచి ఖర్చు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. చేతులు కడుక్కోవడానికి కూడా నీళు ఉపయోగించడం లేదు. పేపర్లతో తుడుచుకుంటూ మమ అని అనిపించేటంత నీటి సమస్య ఉంది. కొన్ని పెద్ద పెద్ద హోటళ్లలో సాంబారు, రసం వంటి వాటిని మెనూలో ఉంచడం లేదు. మెనూలో సాంబారు వడ, రసం ఇడ్లీలతో పాటు భోజనంలో సాంబారు లేకుండా చట్నీతోనే కానిచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. మెనూను చూసి కస్టమర్లు కూడా సాంబారు అడిగితే నీటి ఎద్దడి అంటూ నేరుగానే చెబుతున్నారు. ప్రస్తుతం బెంగలూరులో పది రోజులకు ఒకసారి నీటి సరఫరాను బెంగళూరు మహా నగరపాలిక సంస్థ చేపడుతుంది. అందుకే ప్రతి నీటి బొట్టును కూడా గొంతు తడపుకోవడానికే వినియోగిస్తున్నారు.ప్రతి రోజూ స్నానాలు చేయడం కూడా కొందరు మానేశారు. శరీరం నుంచి దుర్గంధం రాకుండా సెంట్లు, స్ప్రేలను వాడుతున్నారని ఒక టెక్కీ చెబుతుండటం విశేషం. నీటిని నిల్వ చేసుకుంటే బెంగళూరు కార్పొరేషన్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. నగరంలో బోర్లన్నీ ఎండి పోవడంతో సమస్య మరింత తీవ్రమయింది. రాజకీయ నేతల ఇళ్లకు మాత్రం రోజూ నీటి సరఫరా అవుతుండటాన్ని ప్రజలు నిలదీసిన ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక బెంగలూరులో ప్రస్తుతం నీటి ఎద్దడి నెలకొన్న కారణంగా భవనాల నిర్మాణాలను నిలిపేయాలని ఆపేశారు. వాటర్ బాటిల్స్ కూడా రేట్లను వ్యాపారులు పెంచేశారు. నీటి ఛార్జీలను కూడా పెంచడంతో కొనుగోలు చేసే శక్తి ఉన్న వారు మాత్రమే వాటిని ఇంటికి తెచ్చుకుంటున్నారుబెంగళూరులో బిల్డింగ్ కనస్ట్రక్షన్స్ పనులు నిలిచిపోవడంతో కూలీలు అనేక మంది తమ సొంతూళ్లకు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు. దీంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. గత నెల రోజుల నుంచి బెంగలూరులో వ్యాపారాలు జరగక అనేక మంది తోపుడు బండ్లను మూసివేసుకున్నారు. ఖరీదైన హోటల్స్ మాత్రమే తెరిచి ఉంచాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే మెస్ ల వద్ద కూడా క్లోజ్ అనే బోర్డులు దర్శనమిస్తుండటంతో అనేక మంది తక్కువ ధరకు ఆహారం దొరకక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బ్రహ్మచారులు ఈ ఇబ్బంది నుంచి బయట పడేందుకు చేతికి వంటపని చెబుతున్నారు.

# తాడ్వాయిలో తప్పిన రోడ్డు ప్రమాదం



ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. తాడ్వాయి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఇసుక లోడుతో వెళుతున్న ఓ లారీ అదుపుతప్పి జాతీయ రహదారి మధ్యలో డివైడర్లను 500 మీటర్లు ఢీ కొట్టుకుంటూ మసీదు సమీపంలో రోడ్డు పక్కన పడిపోయింది. ఈ ప్రమాద సమయంలో రోడ్డుపై ఎదురుగా ఇతర వాహనాలు, ప్రజలు ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెద్దపల్లి బీజేపీ క్యాండెట్ ఛేంజ్..?

కరీంనగర్, ఏప్రిల్ 12, తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రచారం మొదలు పెట్టిన బీజేపీ ఈసారి 10 నుంచి 12 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం మొదలు పెట్టింది. అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఏప్రిల్ 20 తర్వాత జాతీయ నాయకులు కూడా ప్రచారానికి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు కమలనాథులు. ఈ తరుణంలో బీజేపీ టికెట్లు ప్రకటించిన అభ్యర్థుల్లో కోవర్ట్‌ను గుర్తించింది. ఎంతో నమ్మకంతో పార్టీ టికెట్ ఇస్తే.. ప్రచారం చేయకుండా మిన్నకున్న అభ్యర్థిని మార్చాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది.పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ఇటీవలే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన గోమాస శ్రీనివాస్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర సమితిలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గోమాస శ్రీనివాస్ తర్వాత టీడీపీలో, బీఎస్పీలో పనిచేశారు. మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ టికెట్ గడ్డం వంశీకి ఇస్తుందని తెలియడంతో బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ అధిష్టానం కూడా నమ్మకంతో టికెట్ ఇచ్చింది.బీజేపీ టికెట్ ప్రకటించి దాదాపు 20 రోజులు దాటింది. చాలా మంది టికెట్ ప్రకటించక ముందునుంచే తమ నియోజకవర్గాల్లో ప్రచారం మొదలు పెట్టారు. అయితే పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాత్రం టికెట్ ఇచ్చినా పెద్దగా ప్రచారం చేయడం లేదు. మొక్కుబడిగా చిన్నచిన్న సమావేశాలకే పరిమితమవుతున్నారు. దీంతో బీజేపీ అధిష్టానం గోమాస తీరుపై దృష్టిపెట్టింది.గోమాస శ్రీనివాస్ 2009 నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2009లో టీఆర్ఎస్ టికెట్‌పై పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత 2014లో టీడీపీ టికెట్‌పై పోటీ చేశారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా కూడా పోటీచేశారు. అయితే ఆయన ఎన్నికల్లో ప్యాకేజీ కోసమే పోటీ చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీల నుంచి టికెట్ తెచ్చుకుని తర్వాత ప్రత్యర్థుల నుంచి ప్యాకేజీ తీసుకుంటారని గతంలో ఆరోపణలు వచ్చాయి. గతంలో బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వగా, ఆయన గడ్డం వివేక్ నుంచి ప్యాకేజీ తీసుకుని ఆయన గెలుపునకు సహకరించినట్లు ప్రచారం జరిగింది. ఇందుకు కాలు జారి పడినట్లు సాకు చూపారని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకోకుండా హడావుడిగా ఎంపీ టికెట్ ఇచ్చిన బీజేపీ ఇప్పుడు పునరాలోచనలో పడింది.గోమాస తీరుపై అనుమానంతో ఉన్న బీజేపీ ఇప్పుడు మరో అభ్యర్థి కోసం వేట సాగిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత కాషాయ నేతలకు టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ టికెట్ వస్తుందన్న ఆశతో బీఆర్ఎస్ నుంచి హస్తం తీర్థం పుచ్చుకున్న వెంకటేశ్ నేతకు కాంగ్రెస్ పార్టీ హ్యాండ్ ఇచ్చింది. దీంతో ఆయన పార్టీతో అంటీ ముట?టనట్లు ఉంటున్నారు. ఈ క్రమంలో బీజేపీతో టచ్‌లోకి వెళ్లారు. కమలం నేతలు కూడా అభ?యర్థిని మార్చే ఆలోచనలో ఉండడంతో వెంకటేశ్ నేతను పార్టీలో చేర్చుకుని టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు చకచకా మార్పులు జరుగుతున్నట్లు సమాచారం

# సూపర్ యాప్ తో రైల్వే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12,భారతీయ రైల్వేలు దేశానికి గుండెకాయలాంటిది. దేశంలోని ఒక మూలను మరొక మూలకు కనెక్ట్ చేయడంలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. గత కొన్నేళ్లుగా రైల్వే అనేక సమస్యలకు టెక్నాలజీ ద్వారా పరిష్కారాలను కనుగొంటోంది. ప్రతి సమస్యకు ప్రత్యేక యాప్ ఉండటం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని భారతీయ రైల్వే శాఖ గుర్తించింది. అందుకే ఓ సూపర్ యాప్‌ని డెవలప్ చేస్తున్నారు అధికారులు. ఈ సూపర్ యాప్ రైల్వే అందించే అన్ని సేవలను ఒకే చోట ప్రజలకు అందించబోతోంది. దీంతో ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.భారతీయ రైల్వే ఈ సూపర్ యాప్ సాంకేతికంగా చాలా అధునాతనంగా ఉంటుందని అధికారులు తెలిపారు. దాదాపు అన్ని సేవలను ఒకే దాని క్రిందకు తీసుకురావడానికి పని చేస్తోంది. దీని ద్వారా ఒకే చోట టికెట్ బుకింగ్, రైలు ట్రాకింగ్ వంటి అనేక సేవలు పొందవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది కాకుండా, భారతీయ రైల్వే టికెట్ వాపసు కోసం 24 గంటల సేవను కూడా ప్రారంభించబోతోంది. దీనివల్ల టికెట్ రద్దు సౌకర్యం మరింత సౌకర్యవంతంగా, వేగంగా ఉంటుంది.ప్రస్తుతం, ఎఖీఆఅ రైల్ కనెక్ట్ యాప్ భారతీయ రైల్వేలలో అత్యంత ప్రజాదరణ పొందిన మొబైల్ అప్లికేషన్.

# మూడు ప్రైవేట్ ఆసుపత్రుల ప్రసూతి గదులు సీజ్

సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ల ప్రసూతి గదులను కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు గురువారం తెలిపారు. 2023-24లో 100% సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే ప్రసవాలు చేసిన వేములవాడలోని అమృత నర్సింగ్ హోమ్, వాసుదేవ ఆసుపత్రి, సిరిసిల్లలోని సరయు ఆసుపత్రిలోని ప్రసూతి గదులను సీజ్ చేసి వారికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

# కాసులు కురిపిస్తున్న పెనాల్టీలు

ముంబై, ఏప్రిల్ 12, (న్యూస్ పల్స్) దూర ప్రయాణం చేయాలంటే చాలామంది నేటికీ రైళ్లకే ఓటు వేస్తారు. రైల్వే శాఖ కూడా అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చింది కాబట్టి చాలామంది అందులోనే వెళ్ళడానికి సుముఖత వ్యక్తం చేస్తారు. ఇక ఇటీవల వందే భారత్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురావడంతో చాలామంది దూర ప్రయాణాలకు వాటికే ఓటు వేస్తున్నారు. అయితే ఈ ప్రయాణాలకు సంబంధించి కొంతమంది టికెట్లు కొనుగోలు చేయరు. టీసీలకు దొరకకుండా బోగిల వెంట బోగీలు మారుతుంటారు. వీరిని అన్నిసార్లు పట్టుకోవడం కుదరకపోయినప్పటికీ.. కొన్నిసార్లు మాత్రం టీసీలు పట్టుకుంటారు. అపరాధ రుసుం విధిస్తారు. ముక్కు పిండి ఫైన్ వసూలు చేస్తారు. కొన్నిసార్లు జైలు శిక్ష కూడా విధిస్తారు. అయినప్పటికీ కొంతమంది టికెట్ లేకుండానే రైలు ప్రయాణం సాగిస్తారు.వాస్తవానికి మన రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్దది. రోజుకు లక్షల్లోనే ప్రయాణికులు రైళ్ల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. రైల్వే చార్జీలు కూడా సామాన్లకు అందుబాటులోనే ఉంటాయి. అయితే ఈ రైళ్లల్లో కొన్ని నిబంధనలు ఉంటాయి. వాటిని ఉల్లంఘిస్తే రైల్వే శాఖ కేసులు పెడుతుంది. జరిమానాలు విధిస్తుంది. అయితే ఈ రైళ్లల్లో ప్రయాణించేవాళ్లు కచ్చితంగా టికెట్ కొనుగోలు చేయాలి. టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే రైల్వే శాఖ ఊరుకోదు. టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు దొరికిపోతే అపరాధ రుసుం విధిస్తుంది. ఇలా ప్రయాణికుల నుంచి ఒక సంవత్సరంలో రైల్వే శాఖ 173.89 కోట్లు జరిమానాగా వసూలు చేసింది. పశ్చిమ రైల్వే విభాగం ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు పలు రైళ్లల్లో టీసీ ల ద్వారా చెకింగ్ నిర్వహించింది. ఇలా చేయగా రైల్వే శాఖకు 173.89 కోట్లు వసూలయ్యాయి. ఇందులో ముంబై ప్రాంతం నుంచే 46.90 కోట్లు ఫైన్ రూపంలో వచ్చాయి.ఇక గత మార్చి నెలలో 16.77 కోట్ల పెనాల్టీని రైల్వే శాఖ వసూలు చేసింది.. ఏసీ బోగీల్లో అనధికార ప్రయాణాలను నిలిపి వేసేందుకు రైల్వే అధికారులు చెకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఈ ఏడాది మార్చి వరకు సుమారు 60 వేల మంది ప్రయాణికులు టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు గుర్తించారు. వారి నుంచి జరిమానా వసూలు చేశారు. ఇంకా కొంతమందిని జైళ్లకు కూడా పంపించారు. అయితే గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది మార్చి వరకు రైల్వే అధికారుల చెకింగ్ లో 25% కంటే ఎక్కువ మంది ప్రయాణికులు టికెట్ లేకుండా రైళ్లల్లో ప్రయాణించారు. అధికారులు ఆ స్థాయిలో తనిఖీలు చేస్తున్నప్పటికీ అనధికార ప్రయాణాలు చేసే వారి సంఖ్య తగ్గడం లేదన్నమాట.

# మానసికంగా క్రుంగిపోతున్న కవిత



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12, (న్యూస్ పల్స్)జైలు జీవితం ఎవరికైనా దుర్భరమే. అప్పటివరకు అయినవారితో కలిసి ఉంటూ.. అనుకున్న జీవితాన్ని జీవిస్తూ ఉండగా.. ఉన్నపళంగా ఊచల వెనక్కి వెళ్లడం ఎవరినైనా కుంగదీస్తుంది. అప్పటి వరకు ఉన్న గౌరవం, సదుపాయాలు, అనుబంధాలన్నీ దూరమై మానసిక గందరగోళంలోకి జారిపోతారు. కొందరు రోజుల వ్యవధిలోనే డిప్రెషన్‌లోకి కూడా వెళుతారు. కొందరు ఏళ్లు గడిచినా మానసికంగా దృఢంగానే ఉంటారు. సాధారణంగా ఒక వ్యక్తి జైలుపాలైనప్పుడు వారు గురయ్యే మానసిక పరిస్థితులను మానసిక నిపుణులు మూడు దశలుగా విభజిస్తారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనతికాలంలోనే అశేష అభిమానాన్ని సంపాదించుకున్న నాయకురాలు. బలమైన వాదనను వినిపించే మహిళ నేతగా ఉన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా నిత్యం ప్రజల్లో తిరిగారు. ఆమె లిక్కర్ కేసులో తిహార్ జైలులో ఉన్నారు. కోర్టుల్లోనూ ఆమెకు వరుస ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. కోర్టు ఆమెకు రిమాండ్ పొడిగించిన రోజు న్యాయమూర్తిని ఉద్దేశిస్తూ రాసిన నాలుగు పేజీల లేఖను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉన్నదా? అనే చర్చ జరుగుతున్నది.సాధారణంగా ఒక వ్యక్తి జైలుకు వెళ్లినప్పుడు వెంటనే అక్కడి నుంచి బయటపడేది ఎలా? అనేది ఆలోచిస్తారు. తమకు ఉన్న పరిచయాలు, న్యాయమార్గాలు, అధికారం, ఇతర మార్గాలను అన్వేషిస్తారు. ఇది ప్రొటెక్టివ్ మెకానిజం దశలోకి వస్తుంది. ఎమ్మెల్సీ కవిత ఈ ఫేజ్‌ను దాటారు. రెండో ఫేజ్‌లో వారిలో మానసిక మార్పులు వస్తాయి. తాము నిర్దోషులను నిరూపించుకోవడానికి అవకాశాలు ఇవ్వాలని కోరుతుంటారు. వాస్తవానికి వాటితో ఫలితాలు ఉండకున్నా ఓ ప్రయత్నం చేస్తే అవకాశం దక్కుతుందేమోననే ఆశలు ఉంటాయి. తాము నిర్దోషులమని కోర్టుకు చెప్పాలని అనుకుంటారు. కవిత ఈ దశను కూడా దాటినట్టు చెబుతున్నారు.ఇక మూడో దశ ఎమోషన్స్ ఫేజ్. తాను మహిళను, తల్లిని, బిడ్డల భవిష్యత్ లేదా.. కులం, మతం, కుటుంబ పరిస్థితులు, అనారోగ్యం వంటి అంశాలను ఎంచుకుని బయటికి రావాలనే ప్రయత్నాలు చేస్తారు. తన కుమారుడికి పరీక్షలున్నాయని, తాను దగ్గర ఉండాల్సిన అవసరం ఉన్నదని కవిత మధ్యంతర బెయిల్ కోసం విజ్ఞప్తి చేశారు. లేఖ కూడా రాశారు. వీటి ఆధారంగా కవిత ఇప్పుడు మూడో దశలో ఉన్నారని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఈ స్టేజీ దాటితే డిప్రెషనే.ఎప్పుడూ జనంలో తిరిగి.. నిత్యం ప్రశంసలు పొందే వారు జైలులో ఒంటరి జీవితాన్ని తట్టుకోలేరు. నిద్రపట్టకపోవడం, ఆహారం సహించకపోవడం వంటివి మొదలవుతాయి. ఈ దశకు రాకూడదంటే మానసికంగా చాలా బలంగా ఉండటం అవసరం. జైలులో మెడిటేషన్ చేయడం, తోటివారితో, సిబ్బందితో కలివిడిగా ఉండటం అవసరం. ఈ దశకు చేరుకోవడానికి కూడా ఒక్కో మనిషికి ఒక్కో అవధి ఉంటుంది. వారి వారి మానసిక దృఢత్వాన్ని బట్టి కొందరికి 40 రోజులు.. మరికొందరికి 120 రోజుల సమయం పట్టే అవకాశం ఉందని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.మనవాళ్లెవరు? కానివారెవరు? అనే ఆలోచనలు వారికి వస్తాయట. ఆ తర్వాత అవే అనుమానాలు బయటపడుతాయి. ఒంటరితనం ఎక్కువగా కుంగదీస్తుంటుంది. కొన్ని అంశాలు జరగవని తెలిసి కూడా ప్రయత్నిస్తూ ఉంటారు. దీన్ని ఎలివేషన్ ఆఫ్ మూడ్‌గా వర్ణిస్తారు. ఒక వ్యక్తి నిత్యం వెళ్లేదారిలో ఏదైనా ఆటంకం వచ్చినప్పుడు మెదడు వెంటనే వేరే మార్గాలను అన్వేషిస్తుంది. గతంలో వెళ్లిన మార్గం, తెలుసుకున్న దారులను గూగుల్ మ్యాప్‌లో చూపుతుంది. ఆ దారులు ఫలించవచ్చు, ఫలించకపోవచ్చును. కానీ, ఓ ప్రయత్నం చేయాలని అనుకుంటారు. జడ్జీకి లేఖ రాయడం ఇలాంటిదే.

న్యాయమూర్తులు సహజ న్యాయసూత్రాలు, రాజ్యాంగ నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటారు. ఇందులో తన లేఖ ప్రభావం ఏమీ ఉండదని తెలిసినా ఆ ప్రయత్నం చేశారు. ఈ దశలన్నీ దాటిపోయాక ఎవరినీ నమ్మలేని స్థితికి చేరుకుంటారు. మైండ్ రీథింకింగ్‌లో పడిపోతుంది. కొన్ని సందర్భాల్లో పూర్తిగా కొలాప్స్ అవుతుంది. మరికొన్ని సందర్భాల్లో యాక్సెప్టెన్సీ పెరిగిత అప్రూవర్లుగా మారుతారని నిపుణులు చెబుతున్నారు

# కొప్పుల ఈశ్వర్ వాకింగ్ ప్రచారం


పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు భారత రాష్ట్ర సమితి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. ఉదయాన్నే కళాశాల మైదానానికి చేరుకున్న అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి వాకర్స్ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఓటర్స్ తో కలిసి అల్పాహారాన్ని సేవించారు.

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థులుగా గతంలో మన ఏరియా కు సంబంధించిన వారు ఉండేవారు కాదని, స్థానికుడైన తనకు మద్దతు తెలపాలని కోరుతున్నామని అన్నారు. గతంలో సింగరేణి నాయకుడిగా మంత్రిగా ఈ ప్రాంతంలో సేవ చేసే అవకాశం కలిగించారాని, ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా భారత రాష్ట్ర తరపున పోటీ చేయడం జరుగుతుందని, తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఫోటోలను అభ్యర్థించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వాకర్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# కవితక్కకు కష్టాలేనా

హైదరాబాద్, ఏప్రిల్ 12,కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటపడే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఇది న్యాయనిపుణులు చెబుతున్న మాట. ఒకవైపు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సీబీఐ కూడా కేసు నమోదు చేయడంతో ఇక కవిత ఇప్పట్లో జైలు నుంచి బయటకు వచ్చే అవకాశాలు లేవన్నది మాత్రం న్యాయనిపుణుల అభిప్రాయంగా వినిపిస్తుంది. కవితను బలమైన సెక్షన్లతో ఫిక్స్ చేస్తున్నారన్న ఒపీనియన్ ను లీగల్ ఎక్స్‌పర్ట్స్ ద్వారా తెలుస్తుంది. కవితక్కకు ముమ్ముందు కష్టాలే తప్ప బెయిల్ వచ్చే అవకాశాలు చాలా తక్కువని చెబుతున్నారు. ఇప్పటికే నెల రోజుల నుంచి... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మార్చి 15వ తేదీన హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమెను పది రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన అనంతరం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా ఆమెకు జ్యుడిషియల్ రిమాండ్ ను విధించారు. 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో తిరిగి కోర్టుకు తీసుకురాగా మరొకసారి ఆమెకు ఈ కేసులో కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ కు విధించింది. ఈ నెల 23వ తేదీ వరకూ కవిత తీహార్ జైలులోనే జ్యుడిషియల్ రిమాండ్ లో ఉండనున్నారు. ఇదిలా ఉండగానే కవిత విషయంలో సీబీఐ ఎంటరైంది. సీబీఐ కూడా ఇదే కేసులో కవితపై కేసు నమోదు చేసింది. ఈడీ కేసులో బెయిల్ వచ్చినా.. మళ్లీ సీబీఐ కేసును కవితను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అందుకే కవిత తరుపున న్యాయవాదులు న్యాయస్థానంలో పోరాడుతున్నారు. ఆమెతరుపున లాయర్ మోహిత్ రావు కవితను సీ?బీఐ అరెస్ట్ చేయడంపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. జైల్లో ఉన్న కవితను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ఆయన పిటీషన్ లో ప్రశ్నించారు. ఎలాంటి నోటీసులు లేకుండా కవితను అరెస్ట్ చేశారని ఆయన వాదించారు. దీంతో ఈ కేసులో తాను ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని, ఈ కేసు గురించి తనకు తెలియదని న్యాయమూర్తి మనోజ్ తెలిపారు. రేపు ఉదయం రెగ్యులర్ కోర్టులో పిటీషన్ వేయాలని కోరారు. దీంతో రేపటి విచారణలో ఏం జరగనుందన్నది ఆసక్తికరంగా మారింది. న్యాయవాదుల అభిప్రాయం మేరకు కవితకు సీబీఐ కేసులో కూడా ఊరట లభించే

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ –నేడు ఆయన వర్ధంతి




బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ ఆయన అసలు పేరు బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడిగా మాజీ బీహార్ ముఖ్యమంత్రి గా,సంఘ సంస్కర్త గా, రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో నన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్" (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది.

బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు.

1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచన పరుడిగా పని చేసాడు.

మండల్ కమిషన్ : 1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేసాడు దీనిని మండల్ చైర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. కమిషన్ నివేదిక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పరిశీలనలోకివచ్చింది. కానీ అమలు జరగలేదు. ఒక దశాబ్దం తరువాత ప్రధాన మంత్రివిశ్వనాధ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు. అతను 1982 ఏప్రిల్ 13 న మరణించాడు. అతని భార్య సీతా మండల్. వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు రవీంద్రనాథ్ యాదవ్, సచీంద్రనాథ్ యాదవ్, మణీందర్ కుమార్ మండల్, గిరీంద్రనాథ్ మండల్, జ్యోతీంద్రనాథ్ యాదవ్. అతనికి రేనూ సింగ్, వీణా మండల్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భారత ప్రభుత్వం 2001లో అతని గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంపును విడుదలచేసింది. 2007లో స్థాపించబడిన ఒక కళాశాల "బి.పి.మండల్ ఇంజనీరింగ్ కళాశాల" అని నామకరణం చేసారు.

# దుమ్మురేపిన బిర్యానీల ఆర్డర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 12 బిర్యానీ దేశ వ్యాప్తంగా ఫేమస్. ప్రాంతాలను బట్టి అక్కడి సంప్రదాయ వెరైటీ రెసిపీలు ఉండొచ్చు. కానీ, బిర్యానీ మాత్రం ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆల్ టైం అందరి ఫేవరేట్ డిష్ గా కొనసాగుతోంది. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీలకు ఉండే డిమాండ్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక రంజాన్ మాసం వంటి సమయాల్లో ఆ బిర్యానీలకు ఉండే డిమాండ్ అమాంతం పెరిగిపోతుంటుంది. ప్రతి సంవత్సరం ఇదే జరుగుతుంది. ఈసారి కూడా బిర్యానీలను జనం ఎంతగా ఇష్టపడ్డారో తెలిపే డేటాను ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ విడుదల చేసింది.మామూలు రోజులతో పోల్చితే రంజాన్ మాసంలో బిర్యానీల ఆర్డర్ లు దాదాపు 15 శాతం పెరిగినట్లుగా స్విగ్గీ సంస్థ ప్రకటించింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 8 వరకూ దేశ వ్యాప్తంగా వచ్చిన బిర్యానీ ఆర్డర్ ల డేటాను స్విగ్గీ తాజాగా ప్రకటించింది. మరోవైపు, రంజాన్ మాసంలో సాంప్రదాయ వంటకాలైన హలీమ్, సమోసా లాంటి ఆర్డర్లు కూడా భారీగానే ఉన్నాయని ఆ డేటా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ టాప్ ప్లేస్ లో ఉండగా.. 5.3 లక్షల ప్లేట్ల హలీమ్ ఆర్డర్లు ఇక్కడి నుంచి వచ్చాయని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది.స్విగ్గీ ప్రకటించిన వివరాల ప్రకారం.. రంజాన్ నెలలో సాయంత్రం 5.30 నుంచి 7 గంటల మధ్య ఇఫ్తార్ ఆర్డర్లు 34 శాతం పెరిగాయి. దేశ వ్యాప్తంగా రంజాన్ నెలలో సాంప్రదాయ వంటకాల ఆర్డర్లు చెప్పుకోదగ్గరీతిలో పెరిగాయి. ఫిర్ని వంటకం ఆర్డర్లు ఏకంగా 80.97 శాతం పెరిగాయి. మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫాలూదా 57.93 శాతం, ఖర్జూరాలు 48.40 శాతం పెరిగాయి. రంజాన్ పండుగ ఈ నెల రోజుల్లో దేశవ్యాప్తంగా ఏకంగా 60 లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లను తాము డెలివరీ చేసినట్లు స్విగ్గీ తెలిపింది. మిగతా నెలలతో పోలిస్తే రంజాన్ నెలలో బిర్యానీ ఆర్డర్లు 15 శాతం పెరిగాయని పేర్కొంది. ఇఫ్తార్ సమయంలో చేసుకొనే ఆర్డర్‌లలో చికెన్ బిర్యానీ, మటన్ హలీమ్, సమోసా, ఫలుదా, ఖీర్‌లు టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు చెప్పింది. హలీమ్ ఆర్డర్లలో ఏకంగా 1454.88 శాతం పెరుగుదల నమోదైందని స్విగ్గీ వెల్లడించింది.

## 14 సీట్ల కోసం 14 నుంచి రేవంత్ ప్రచారం

హైదరాబాద్, ఏప్రిల్ 12పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి రెడీ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. 14 ఎంపీ సీట్లే లక్ష్యంగా బహిరంగ సభలు, రోడ్ షోలతో ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కంటే ముందుగానే..ఎన్నికల ప్రచారం రంగంలోకి దిగుతున్నారు. ప్రతిపక్షాలను డిఫెన్స్‌లో పడేసేలా?ప్రచార ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు రేవంత్ రెడ్డి.వచ్చే నెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో ఈ నెల 14 నుంచి ఎన్నికల ప్రచారానికి తెరలేపనున్నారు సీఎం రేవంత్. ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మూడుకు తగ్గకుండా బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు. పబ్లిక్ మీటింగ్‌లతో పాటు రోడ్ షోలు నిర్వహించేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు సీఎం రేవంత్.ఇప్పడికే ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆర్ఎస్, బీజేపీ నేతలను హస్తం గూటికి చేర్చుకుంటున్నారు. ఇంకా బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న నేతలను లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో చేర్చుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్‌లోకి రాకపోయినా.. బీఆర్ఎస్‌లో సైలెంట్‌గా ఉండేలా ట్రిక్స్ ప్లే చేస్తున్నారు రేవంత్ రెడ్డి.ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తూ.. కొత్త, పాత నేతల మధ్య సమన్వయం ఉండేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఇక ప్రచారంలో వంద రోజుల పాలనను ప్రజల్లో తీసుకెళ్తూనే? పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను వివరించేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పడికే ప్రతి ఎంపీ నియోజకవర్గానికి ఒక సమన్వయ కర్తను నియమించారు. వాళ్లు హైదరాబాద్, ఢిల్లీలోని వార్ రూమ్‌లకు టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు అభ్యర్థి గెలుపుపై సర్వేలను అందచేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు.

# ఓటు జారీ గల్లంతైందే...

హైదరాబాద్, ఏప్రిల్ 12 రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్ .. ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు.పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉం?యి. కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే. ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరు శాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని..అంతే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి.. ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు. అందుకే ప్రజల్లో నిగూఢంగా ఉన్నా తెలంగాణ వాదాన్ని అందుకున్నారు. ఒడిదుడుకులు అయినా ఆయన ముందుకు సాగారు. విజయంతం అయ్యారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే విజయాస్త్రం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు..కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. రెడ్డి వర్గానికి కేసీఆర్ చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన కేబినెట్‌లో ఆరుగురు రెడ్డి మంత్రులు ఉండేవారు. కానీ వారంతా సంప్రదాయకంగా కాంగ్రెస్ మద్దతుదారులు. సెంటిమెంట్ కారణంగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందేమీ లేదంటే.. వారు ఎంత దూరమయ్యారో అర్థం చేసుకోవచ్చు. చివరికి బీసీల్లోని ప్రధాన సామాజికవర్గాలను కూడా కేసీఆర్ కొన్ని కీలక నిర్ణయాలతో దూరం చేసుకున్నారు. ముదిరాజ్ లాంటి పెద్ద సామాజికవర్గానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు. పద్మశాలీలకు కూడా టికెట్లివ్వలేదు. పైగా గెలవలేరని అందుకే ఇవ్వలేదని మొహం మీదనే చెప్పారు. దాంతో 26.25 లక్షలున్న ముదిరాజుల ఓట్లలో అత్యధికం బీఆర్ఎస్ కు దూరమైంది. అలాగే 11.80 లక్షలున్న పద్మశాలీల్లో కూడా తమనుపై కేసీయార్ చిన్నచూపు చూశారని దూరమయ్యారు. ముదిరాజ్ నేత అయిన ఈటల రాజేందర్ ను కేసీయార్ కావాలనే అవమానించారనే అభిప్రాయం వాళ్లలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం బీసీల మద్దతే. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. పై సామాజికవర్గాలు బలమైన మద్దతుదారుగా ఉండటం వల్లే 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రాష్ట్రవిభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో పై సామాజికవర్గాలు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉండటంతో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2023 ఎన్నికల్లో కేసీయార్ స్వయంకృతం వల్ల మెజారిటి సామాజికవర్గాలు దూరమవ్వటంతో ఫలితం రివర్స్ అయింది. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకనే 17 పార్లమెంటు సీట్లలో ఆరుసీట్లను బీసీలకే కేటాయించారు. జహీరాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాలను మున్నూరుకాపులకు కేటాయించారు. చేవెళ్ళ సీటులో ముదిరాజ్ ను పోటీచేయిస్తున్నారు. సికింద్రాబాద్ టికెట్ ను గౌడ్ కు ఇచ్చారు. భువనగిరిలో గొల్ల కురుమ, హైదరాబాద్ సీటును యాదవ సామాజికవర్గానికి కేటాయించారు. అలాగే బీసీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ముదిరాజ్ సామాజికవర్గంలోని పెద్దలతో భేటీ అవబోతున్నారు. అలాగే మున్నూరుకాపులు, యాదవులతోనూ సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దూరమైన వర్గాలను దగ్గర చేసుకోవడం అంత తేలిక కాదు. సక్సెస్ అయితే మాత్రం బీఆర్ఎస్ ఉనికిపై వస్తున్న సందేహాలన్నీ పటాపంచలు అయిపోతాయి.

# సిక్సర్ అంటున్న కాంగ్రెస్ రామరాజ్యమంటున్న బీజేపీ కరువు అస్త్రంతో గులాబీ

హైదరాబాద్, ఏప్రిల్ 12 వచ్చే నెలలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు ఒక్కో పార్టీ ఒక్కో ప్రచార అస్త్రాన్ని ఎంచుకుంటుంది.ఎవరి అస్త్రాలతో వారు సరికొత్త వ్యూహాలను రచిస్తూ ముందుకు వెళుతున్నారు.ఇందిరమ్మ రాజ్యం,రామరాజ్యం వంటి నినాదాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతున్నాయి.రాష్ట్రంలోని మొత్తం 17 స్థానాలు ఉండగా.....ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ డజన్ కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని బలంగా చెబుతూంటే....ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన గులాబీ పార్టీ మాత్రం గతంలో ఇచ్చిన " సారు.....కారు...పదహారు " వంటి నినాదాలను ఈసారి పక్కన పెట్టిందనే చెప్పాలి.రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ఎజెండాలను ఒకసారి పరిశీలిస్తే.....ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ....ఇప్పటికే అమలు చేసిన పలు గ్యారెంటీ లను ప్రజల్లో బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ భీమా పెంపు,ఇందిరమ్మ ఇండ్లు....వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుంది. రానున్న రోజుల్లో పంటల భీమా,రైతు భరోసా, వరికి బోనస్, పెన్షన్లు తదితర హామీలను రానున్న రోజుల్లో అమలు చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది.ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది.కాగా రాష్ట్రంలోని పలు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్లె ఎక్కువగా ఉన్నారు. అలాంటి స్థానాలలో కాంగ్రెస్ ఎక్కువ శ్రద్ధ పెడుతుంది.ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆధిపత్యం ఉన్న సెగ్మెంట్ల పై కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది.ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అమలు చేస్తున్న గ్యారెంటీలను మహిళా ఓటర్లకు బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఇటీవలే తుక్కుగూడ లో జరిగిన జన జాతర సభలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలను పార్టీ సమీకరించింది. అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తో పాటు గత ప్రభుత్వ హయంలో జరిగిన వైఫల్యాలను కూడా కాంగ్రెస్ బలంగా ప్రచారం చేస్తుంది. మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్,కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి,ఫోన్ ట్యాపింగ్ ,గొర్రెల స్కాం, ఆవుల స్కాం....ఇలా అనేక వైఫల్యాలను ఎత్తిచూపుతూ....ఆ పార్టీనీ మరింత బలహీన పరిచేందుకు ఆ పార్టీ నేతలను వరుసగా కాంగ్రెస్ లో చేర్చుకుంది.ఆ పార్టీ నుంచి వచ్చే వలస నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చి ముల్లును ముల్లుతోనే తీసే వ్యూహానికి కాంగ్రెస్ తెర లేపుతుంది.ఎన్నికల ప్రచార తీవ్ర రూపం తీసుకునే సమయానికి గులాబీ పార్టీని మరింత వీక్ చేసేందుకు బిఆర్ఎస్ ను ఉచ్చులో బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.పదేళ్లు పాలించి హ్యాట్రిక్ విజయం సాధించాలి అనుకున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రేక్ ఇచ్చారు.దీంతో ప్రతిపక్ష హోదాలోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రైతులకు కష్టాలు మొదలు అయ్యాయని,రాష్ట్రంలో త్రాగు నీటి,సాగు నీటి కరువు ఏర్పడిందని,కరెంటు కోతలు మొదలు అయ్యాయని.....ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు గుప్పిస్తూ ఈ అంశాలనే ఎన్నికల ప్రచారానికి వాడుకుంటుంది.పదేళ్లలో లేని కరువు కాంగ్రెస్ ఏర్పడిన నాలుగు నెలలో వచ్చిందని దానికి కాంగ్రెస్ అసమర్ధత, చేతే గాని పాలనే కారణమని,ఈ కారును ప్రకృతి తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలం బాట పట్టారు. ప్రతిపక్ష నేత హోదాలో పొలం బాట పట్టి రైతులతో ముచ్చటించి వారికి ధైర్యం ఇస్తున్నారు.సాగునీటి సరఫరా చేయకపోవడం తో రైతులకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ డిమాండ్ చేశారు. నాలుగు నెలలోనే 200 మందికి పైగా రైతులు మరణించారని.....ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కూడా అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అయితే కేసిఆర్ చెబుతున్న మాటలను మాత్రం అధికార కాంగ్రెస్,బీజేపీ పార్టీలు తిప్పి కొడుతున్నాయి.రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత కూడా కేసిఆర్ కు లేదని పదాల్లో వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఒక్క కుటుంబాన్ని కూడా కేసిఆర్ ప్రభుత్వం ఆదుకోలేదని,లక్షల్లో ఎకరాల్లో పంట నష్టం జరిగితే ఎంత మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించారు అంటూ బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు మండిపడుతున్నాయి.నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో అన్యూహంగా 8 మంది ఎమ్మెల్యేలను గెలుచుకున్న బీజేపీ పార్టీ గత బిఆర్ఎస్ వైఫల్యాలను వివరిస్తూనే......వంద రోజుల కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ఉంది.

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని,రామరాజ్యం తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తుతుంది.వీటితో పాటు ప్రధాని మోడీ ఇమేజ్,అయోధ్య శ్రీరాముడి ప్రణ ప్రతిష్ఠ,రాష్ట్రానికి పసుపు బోర్డు,గిరిజన యూనివర్సిటీ,ఎస్సీ వర్గీకరణకు హామీ తదితర అంశాలను బీజేపీ ప్రస్థావిస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని మోడీకి ఉన్న ఇమేజ్ ను వాడుకొని రాష్ట్రంలో అత్యధిక సభలు పెట్టాలని బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుంది.బీజేపీ ముఖ్యంగా యువత,ఓటర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టింది.విటీతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంది.

# సికింద్రాబాద్ పై కాంగ్రెస్ గురి రంగంలోకి కోమటిరెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 12 సికింద్రాబాద్ లోక్ సభ స్థానంపై అధికార కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. గతంలో చేజార్చుకున్న ఈ స్థానాన్ని ఈసారి ఎలాగైనా దక్కించుకునేందుకు పావులు కదుపుతోంది. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను పార్టీలో చేర్చుకుని, సికింద్రాబాద్ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది.మరోవైపు లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ లోక్సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జి లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు.లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచించారు. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన నివాసంలో అసెంబ్లీ ఇన్చార్జిలతో, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థాయి సమావేశాలకు సిద్ధమవుతుంది. ఈరోజు నాంపల్లిలో తొలి అసెంబ్లీ స్థాయికి సన్నాహక సమావేశం జరుగనుంది.సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి కనీస ప్రాతినిధ్యం లేకున్నా, పట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.అందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్ కు శ్రీకారం చుట్టింది.ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధించినా.....గ్రేటర్ లో ఒకటైన సికింద్రాబాద్ లో సభ పరిధిలోనీ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది.ఏడు స్థానాలకు గాను బిఆర్ఎస్ పార్టీ 6 స్థానాలు కైవసం చేసుకోగా....ఒక స్థానంలో మజ్లిస్ పార్టీ గెలుపొందింది. కొన్ని స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు కూడా కోల్పోయింది. దీంతో గ్రేటర్‌లో ఓటమిని తీవ్రంగా పరగణించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.....గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాల పై ప్రత్యేక దృష్టి సారించింది.అందులో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్,మేయర్ విజయలక్ష్మి, మాజీ మేయర్ రామ్మోహన్,మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియుద్దిన్ మరియు కొందరు కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని....పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతుంది.అయితే సికింద్రాబాద్ లోక్ సభ సీటును పలువురు నేతలు ఆశించినా..... చివరికి ఆ సీటు దానం నాగేందర్ కే దక్కింది.ఇదిలా ఉంటే సికింద్రాబాద్ స్థానంలో గెలుపే లక్ష్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగాల్లో దిగారు. ఇన్‌ఛార్జిగా నియామకం కాగానే తన నివాసం లోక్సభ అభ్యర్థి దానం నాగేందర్ తో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో మంత్రి సమావేశమయ్యారు.సికింద్రబాద్ లోక్ సభ పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి మంత్రి కోమటిరెడ్డి తెలుసుకున్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారితో పాటు అధికారంలో ఉన్న కారణంగా పరిస్థితులు తమకు అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.ఇటు బిఆర్ఎస్ పార్టీ సైతం సికింద్రాబాద్ లోక్ సభ్ స్థానంపై గెలుపే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తుంది.ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన....పద్మ రావు అధ్యక్షతన సమావేశాలు జరుగుతున్నాయి. సనత్ నగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ నివాసంలో శనివారం పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్లు,పార్టీ సీనియర్లు మరియు పార్టీ కార్యకర్తలతో అయన సమావేశం నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అయన సమావేశం నిర్వహించారు.ఇటు సికింద్రాబాద్ సిట్టింగ్ ఎంపిగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి సైతం మరోసారి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

# అదిలాబాద్ నుంచి టీచర్ల మధ్యే పోటీ

అదిలాబాద్, ఏప్రిల్ 12 ఆదిలాబాద్ లోక్ సభ బరిలో ఈసారి ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొంది. ఎస్టీ రిజర్వ్ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఈసారి ఆదివాసులకే అభ్యర్థిత్వాలు ఖరారు చేయడం ఒక ఎత్తైతే పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల వైపు రావడం ఆసక్తికర పరిణామం. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, ప్రత్యర్థి మాజీ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి గోడం నగేష్ పై 58 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి నరేష్ జాదవ్ మూడోస్థానంలో నిలిచారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈసారి కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందుగానే సభల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆదివాసీకే సీటు ఖరారు చేయడంతో ముగ్గురు ఆదివాసీ గోండు తెగకు చెందిన అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది.ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని చేజారనివ్వకుండా బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తుంది. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన మాజీ ఎంపీ గోడం నగేష్ కు టికెట్టు ఖరారు చేయడంతో పాటు ఆదివాసీల ఓట్లపైనే పూర్తిగా గురిపెట్టిన పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా ఒక్కో పోలింగ్ బూత్ కు 370 ఓట్లు తగ్గకుండాప్రణాళికలు రచిస్తుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2111 పోలింగ్ బూత్ లు ఉండగా బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ మూడు ఎస్టీ నియోజక వర్గాల్లో పట్టుసాధించేందుకు ఇప్పటి నుంచే పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. మిగతా పార్టీల కంటే గోడం నగేష్(ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఇదే నియోజక వర్గం నుంచి ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్ టి సెగ్మెంట్ల నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు నలుగురు గెలుపొందడంతో విజయం ఖాయమనే ధీమావ్యక్తమవుతుంది.అయితే పార్టీ టికెట్టు దక్కక నైరాశ్యంలో ఉన్న ఎంపీ సోయం బాపురావుహైకమాండ్ నేతలతో టచ్ లోనే ఉన్నా పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. గత పది రోజులుగా దిల్లీలోనే మకాం వేసిన సోయం బాపురావు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. తనకు కేంద్రంలో నామినేటెడ్ పదవి ఇస్తానంటేనే గోడం నగేష్ తో కలిసి ప్రచారంలో పాల్గొంటానని తేల్చి చెప్పడం గమనార్హం. మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కూడా పార్టీకి దూరంగానే ఉండటంతో లంబాడల ఓట్లు ఈసారి ఎటువైపు దారిమళ్లుతాయో అనే అనుమానం కలుగుతోంది.ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి నేరుగా కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సుగుణపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. గతంలో ప్రగతి శీల ఉద్యమాల్లో, ఆదివాసీ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆత్రం సుగుణకు ఆదివాసుల ఓట్లు దండిగా పడతాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన ఒకే ఒక కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మబొజ్జు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క పట్టుబట్టి ఆత్రం సుగుణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావ డం సీఎం రేవంత్ రెడ్డి... ఇంద్రవెల్లి సభ విజయవంతం కావడం పార్టీలో ఉత్తేజాన్ని నింపింది. పైగా రాజకీయ ఉద్దండులైన మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, విఠల్ రెడ్డితోపాటు డీసీసీబీ ఛైర్మన్ అడ్డి బోజారెడ్డి, జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావుతో సహా ద్వితీయ శ్రేణి క్యాడర్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరడం ఆత్రం సుగుణకు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. తొలిసారిగా కాంగ్రెస్ మహిళా అభ్యర్థిని పోటీలో దించడంతో మహిళల ఓట్లు పడతాయని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు.తొలిసారి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వ్యూహాత్మకంగా ఆదివాసులు ఓట్లపైనే భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి లంబాడాల మెజార్టీ ఓట్లు పడుతాయన్న ధీమాతో లంబాడ తండాల్లో ప్రచారం ముమ్మరం చేస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2008లో కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సక్కు అంతకు ముందు ఉపాధ్యాయుడిగానే పనిచేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సక్కు 2014లో ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి తర్వాత బీఆర్ఎస్ లో చేరిన ఆత్రం సక్కు గిరిజనులు, గిరిజనేతరుల ఓట్లపై భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొనగా, గెలుపు ఓటములను నిర్ణయించే గిరిజనేతరుల ఓట్లే ఇక్కడ కీలకంగా మారనున్నాయి.ఇదిలా ఉంటే ఆదిలాబాద్( నుంచి ప్రధాన పార్టీలు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆదివాసీలు కావడంతో మరోవైపు గిరిజనేతర్ల ఓట్లు గెలుపోటములపై కీలక ప్రభావం చూపనున్నాయి. గతంలో ఆదివాసులకు లంబాడీలకు అనేక పోరాటాలు జరిగాయి. ఈ సందర్భంలో లంబాడ ఓట్లు ఆదివాసులకు ఏ విధంగా అనుకూలిస్తాయో వేచి చూడాలి

# ఆ ఆరింటిపై గులాబీ గురి

హైదరాబాద్, ఏప్రిల్ 12 పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది బీఆర్ఎస్ పార్టీ. 17 ఎంపీ సీట్లలో ఆరు స్థానాలపై మాత్రం గులాబీ పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గులాబీ పార్టీని వీడి జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న నేతల నియోజకవర్గాలను బీఆర్ఎస్ టార్గెట్ చేస్తోంది.చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఉండి కాంగ్రెస్‌లో చేరారు. ఈ ఎన్నికల్లో ఆయన హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సెగ్మెంట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో వరుస సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ గెలుపుకోసం వ్యూహాలు రచిస్తున్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు ఉండటంతో ఆమెకు ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించింది పార్టీ.జహీరాబాద్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బీబీ పాటిల్‌కు బ్రేకులు వేసేందుకు మాజీమంత్రి హరీశ్ రావు చక్రం తిప్పుతున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాములు బీజేపీలో చేరి తన కుమారుడు భరత్‌ను బరిలోకి దింపారు. ఆయనకు చెక్ పెట్టేలా అదే సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను బరిలోకి దించింది బీఆర్ఎస్.సికింద్రాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను బరిలోకి దించుతోంది. ఆదిలాబాద్‌లో గోడెం నగేష్‌ను ఎదుర్కొనేలా సీనియర్ నేత అత్రం సక్కుకు అవకాశం ఇచ్చారు.

# సినిమా



## గోపీచంద్ విశ్వం ఫస్ట్ స్ట్రైక్ విడుదల




మంచి కట్ ఔట్ తో యాక్షన్ హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న గోపీచంద్ చాలా కాలం నుంచి సక్సెస్ లేక సతమతమవుతున్నాడు. ఆయన బాక్స్ ఆఫీస్ వద్ద సాలిడ్ సక్సెస్ అందుకొని చాలా కాలం అయింది.లాస్ట్ టైం వచ్చిన బీమా సినిమా కాస్త పరవాలేదు అనిపించినప్పటికీ కమర్షియల్ గా మాత్రం పూర్తి స్థాయిలో లాభాలను అందించలేకపోయింది.ఇక ఇప్పుడు ఎలాగైనా సక్సెస్ అందుకోవాలి అని సీనియర్ స్టార్ డైరెక్టర్ శ్రీనువైట్ల తో గోపీచంద్ ఒక సినిమా చేస్తున్నాడు.చాలా రోజుల నుంచి విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా షూటింగ్ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ మూవీడైరెక్టర్ శ్రీనువైట్లకు కూడా ఈ మూవీ చాలా కీలకం కానుంది. ఒకప్పుడు దూకుడు లాంటి ఇండస్ట్రీ హిట్టుతో టాప్ డైరెక్టర్ గా కొనసాగిన శ్రీను వైట్ల ఆ సినిమా తరువాత వరుస ఫ్లాపులు అందుకున్నాడు.చాలా కాలంగా ఆయన కూడా సక్సెస్ చూడలేదు.కాబట్టి ఈ సినిమాతో ఈ కాంబినేషన్ తప్పనిసరిగా మంచి హిట్ కొట్టాల్సిన అవసరం చాలా ఉంది. ఇక సినిమా ఫస్ట్ స్ట్రైక్ అంటూ ఒక టీజర్ ని విడుదల చేశారు. విశ్వం అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ మూవీ టీజర్ లో గోపీచంద్ గతంలో ఎప్పుడు లేనంత డిఫరెంట్ క్యారెక్టర్ తో కనిపించబోతున్నట్లు ఇదివరకే దర్శకుడు వివరణ ఇచ్చాడు. ఇక ఈ ఫస్ట్ స్ట్రైక్ లో గోపీచంద్ ఒక గన్నుతో పెళ్లిలోకి వెళ్లి అక్కడ అందర్నీ చంపేసిన విధానం చూస్తే ఖచ్చితంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.అసలు అందరూ సంతోషంగా పెళ్లి చేసుకుంటున్న సమయంలో గోపీచంద్ ఎందుకు వారందరిపై బుల్లెట్ల వర్షం కురిపించాడు అనేది సినిమా చూస్తే కానీ అర్థం కాదు. ఒకవేళ గోపీచంద్ ఇందులో సీరియల్ కిల్లరా?

## సూపర్ లుక్‌లో మెరిసిన ప్రియమణి..!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసి ఇప్పుడు బాలీవుడ్ కి మకాం మార్చింది ప్రియమణి. రావణ్ చెన్నై ఎక్స్ప్రెస్ ఫ్యామిలీ వెబ్ సిరీస్ లతో మంచి గుర్తింపును తెచ్చుకుంది.బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ అట్లీ కాంబినేషన్ లో వచ్చిన జవాన్ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించి అదరగొట్టేసింది. ఆ తర్వాత వరస సినిమాలు చేస్తూ హిట్ లతో దూసుకుపోతోంది. మలయాళం లో వచ్చిన నేను తెలుగు ఓటిటి మూవీ భామకలాపం టు హిందీసినిమాఆర్టికల్ 370 సినిమాల్లో నటించింది. ఆ సినిమాలన్నీ కూడా వరుసగా మంచి విజయాలను అందుకుంటున్నాయి.అయితే తాజాగా అజయ్ దేవగన్ సరసన మైదాన్ సినిమాలో కూడా కనిపించింది ఈమె. ఏప్రిల్ 10 నుండి థియేటర్స్ లో సందడి చేస్తున్న ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. అయితే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చం ముస్లిం మహిళల తయారై ఫోటోల కి ఫోజులు ఇచ్చింది ప్రియమణి. గ్రీన్ గాగ్రా చోళీ ధరించి ముంతాజ్ జువెలరీ తో అలంకరించుకుంది. అలా మంచిగా రెడీ అయిన ఈమె తనకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా తన అభిమానులతో షేర్ చేసుకుంది. ఈద్ ముబారక్ అని తన అభిమానులకు తెలిపింది. అయితే దీనిపై మీరు చాలా ఆనందంగా ఉన్నారని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను పేర్కొంది.. అయితే జై శ్రీరామ్ అంటూ కొంత మంది రాసుకొస్తున్నారు. నవరాత్రికి కూడా ఏం పోస్టు చేయలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. నిజాలు తెలుసుకోకుండా ఆమెను నెటిజన్లు ఇలాంటి తిక్క ప్రశ్నలు వేస్తున్నారు. వాస్తవానికి ఆమె అయ్యంగార్ సామాజిక వర్గానికి చెందిన మహిళ.

## రామ్ చరణ్‌కి అరుదైన గౌరవం..!?



త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సంపాదించుకున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ఇక అలాంటి మన స్టార్ హీరోకి తాజాగా ఒక అరుదైన గౌరవం దక్కింది.అదేంటంటే చెన్నైలోనే పల్లవరంలోని వేల్స్ వర్చువల్ యూనివర్సిటీరామ్ చరణ్ కి గౌరవ డాక్టరేట్ ను ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం ఇదే వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక అసలు విషయం ఏంటంటే ఈనెల 13 న చెన్నైలోని పల్లవరంలోనే వేల్స్ వర్షువల్ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఇందులో భాగంగానే అక్కడికి శని నిర్మాతలు యూనివర్సిటీ ఛాన్సర్ ఈసారి గణేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరపబోతున్నారు.ఇక ఈ వేడుకల కి మెగా పవర్ స్టార్ రాంచరణ్ ముఖ్యఅతిథిగా రాబోతున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు డిజి సీతారాం తెలుగు సినీ ఇండస్ట్రీకి రామ్ చరణ్ అందించిన సేవలకి గాను మేఘ పవర్ స్టార్ రాంచరణ్ కి ఈ గౌరవమైన డాక్టరెట్ ను అందజేయబోతున్నారు. కాగా ఈ వేడుకకు మెగా పవర్ స్టార్రామ్ చరణ్ తో పాటు రాజకీయ ప్రముఖుల సైతం రాబోతున్నారు. ఇక ఇప్పుడు ఈ వార్త తెలిసిన తర్వాత రామ్ చరణ్ కి అరుదైన గౌరవం దగ్గర అభిమానులు అందరూ పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా మెగా పవర్ స్టార్రామ్ చరణ్ కి శుభాకాంక్షలు చెప్తున్నారు. ఇక రామ్ చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్నారు.

## ఓ సాధారణ వ్యక్తి భారీగా డబ్బు సంపాదిస్తే?



దుల్కర్ సల్మాన్ తాజాగా 'లక్కీ భాస్కర్' అనే బహు భాషా చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. రంజాన్‌ను పురస్కరించుకుని తాజాగా చిత్ర టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఒక సాధారణ వ్యక్తి, అసాధారణ స్థాయికి ఎలా చేరుకున్నాడు అనే ఆసక్తిని రేకెత్తిస్తూ రూపొందించిన టీజర్ ఆకట్టుకుంటోంది. ఒక మధ్యతరగతి వ్యక్తి, భారీ మొత్తంలో డబ్బు ఎలా సంపాదించాడు? అతని జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అనే ప్రశ్నలతో టీజర్‌ని మలిచిన తీరు మెప్పించింది. అలాగే టీజర్‌లో దుల్కర్ సల్మాన్ పలికిన సంభాషణలు, కెమెరా పనితనం, నేపథ్య సంగీతం కట్టిపడేశాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన 'సార్/వాతి' వంటి ఘన విజయం తర్వాత దర్శకుడు వెంకీ అట్లూరితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ రూపొందిస్తున్న సినిమా కావడం విశేషం. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కి జోడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## ముంబైలో మకాం వేసిన జూనియర్ ఎన్టీఆర్..



జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా దేవర. ఇక నందమూరి అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలను పెట్టుకున్నారు. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ డీజే స్క్వేర్ సినిమా సక్సెస్ అవడంతో సక్సెస్ మీట్ లో కనిపించారు.

ఇందులో భాగంగానే దేవర సినిమా గురించి అప్డేట్ కూడా ఇచ్చాడు. దేవర సినిమాకి ఎంత డిమాండ్ ఉందో ఆయనే స్వయంగా తెలియజేశారు. కాగా దేవర సినిమా దసరా కానుకగా అక్టోబర్ 14 విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. ఏప్రిల్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతూ పోస్ట్ పోన్ అవుతుంది. కానీ ఈసారైనా కచ్చితంగా అనుకున్న తేదీకి విడుదల చేయాలి అని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తి కావస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తిగాకముందే జూనియర్ఎన్టీఆర్ తన నెక్ట్ సినిమా షూటింగ్ లైన్ లో పెట్టాడు. ఇకపోతే జూనియర్ఎన్టీఆర్బాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తున్న సంగతి చాలా మందికి తెలిసే ఉంటుంది. జూనియర్ఎన్టీఆర్ తన మొదటి సినిమా గా బాలీవుడ్ లో వార్ 2 సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమాలో హీరోగా హృతిక్ రోషన్ నటిస్తున్నాడు. మరి జూనియర్ఎన్టీఆర్ కూడా ఇందులో సెకండ్ హీరోగా నటిస్తాడా లేదా కీలక పాత్రలో ఏమైనా కనిపిస్తాడా అన్నది తెలియాల్సి ఉంది. యష్ రాజ్ ఫిలిమ్స్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వార్ 2 తెరకెక్కుతుంది. ఎన్టీఆర్ రా ఏజెంట్ గా కనిపిస్తారని సమాచారం. ఈ సిరీస్ లో సల్మాన్, హృతిక్ రోషన్, షారుఖ్ ఖాన్, టైగర్ ష్రాఫ్ ఇప్పటికే భాగమయ్యారు. తాజాగా ఎన్టీఆర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు.

## 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్' విడుదల తేది ప్రకటించిన విజయ్




దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాకు 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్' విడుదల తేది ఫిక్స్ అయింది. విజయ్ కెరీర్‌లో 68వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్నారు.ఏజీఎస్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఇప్పటికే ఈ సినిమా నుంచి విజయ్ డబుల్ రోల్‌లో కనిపించిన పోస్టర్ రిలీజ్ అయింది. తాజాగా చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. 1971లో డిబి కూపర్ అనే వ్యక్తి విమానంలో భారీ దొంగతనానికి పాల్పడి గాలిలో విమానం నుంచి పారాచ్యుట్ తో దూకేసాడు. ఆ కూపర్ అనే వ్యక్తి ఇప్పటికి దొరకలేదు. ఆ మిస్టరీని బేస్ చేసుకొని ఈ సినిమాని తీస్తున్నారని టాక్ వినిపిస్తుంది. 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్' సినిమాను సెప్టెంబర్ 05న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. రంజాన్ సందర్భంగా అభిమానులకు ఇలా కానుకగా సినిమా విడుదల తేదిని ప్రకటించారని ఫ్యాన్స్ అంటున్నారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి ఉంది. పైగా శనివారం కూడా కలిసి వస్తుంది. దీంతో ఈ చిత్రానికి కలెక్షన్స్ పరంగా మరింత కలిసొచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు.



# క్రీడలు



## ఆ సమయంలో కెనడా వెళ్లిపోదామనుకున్నా..




సాధారణంగా ఇండియాలో క్రికెట్ కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటి క్రేజ్ ఉంది కాబట్టి ఎంతో మంది యువ ఆటగాళ్లు క్రికెట్ ఫ్యాషన్ గా మార్చుకుంటూ ముందుకు సాగుతూ ఉంటారు అన్న విషయం తెలిసిందే.అయితే ఇలాంటి యువ ఆటగాళ్లు వస్తూపోతూ ఉంటారు. కానీ కొంతమంది ప్లేయర్లు మాత్రమే తమ ప్రతిభ ఏంటో నిరూపించుకుని భారత జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ ఉంటారు.ఇలాగే టీమ్ ఇండియాలోకి ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్లేయర్స్ లో బుమ్రా కూడా ఒకరు. ఇక అందరూ ఫాస్ట్ బౌలర్ల లాగానే ఇతను కూడా జట్టుల స్థానం సంపాదించుకున్నాడు. కానీ తన ప్రతిభతో అతి తక్కువ సమయంలోనే టీమ్ ఇండియాకు కీలక బౌలర్గా మారిపోయాడు. ప్రస్తుతం డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ గా కూడా కొనసాగుతూ ఉన్నాడు అయితే బుమ్రా సంధించే యార్కర్లకు అటు ప్రత్యర్థి బ్యాట్స్మెన్ల దగ్గర కనీసం సమాధానం కూడా ఉండదు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే కీలకమైన డెత్ ఓవర్లలో జట్టును కష్టాలు కడల నుంచి బయటపడేసిన సందర్భాలు బుమ్రా కెరియర్ లో చాలానే ఉన్నాయి. ఇలా టీమ్ ఇండియాలో కీలక బౌలర్గా కొనసాగుతున్న బుమ్రా తన కెరియర్ గురించి ఇటీవల ఆసక్తికర విషయాలను చెప్పుకొచ్చాడు. ఒకానొక దశలో ఏకంగా కెనడాలో స్థిరపడాలని బుమ్రా అనుకున్నాడట. ఆయన భార్య సంజన గణేషన్ తో కలిసి చేసిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించాడు. నా కెరియర్ తొలినాళ్లలో క్రికెట్ కలిసి రాకుంటే.. ఫ్యామిలీతో కలిసి కెనడా వెళ్లిపోయి అక్కడ బంధువుల దగ్గర ఉంటూ ఇక చదువును కొనసాగించాలని అనుకున్నా. కానీ దేశాన్ని విడిచి పెట్టేందుకు మా అమ్మ ఒప్పుకోలేదు. అదృష్టవశాత్తు నాకు టీమిండియాలో కూడా వరుసగా అవకాశాలు వచ్చాయి అంటూ బుమ్రా చెప్పుకొచ్చాడు.

## కోహ్లీ కీలక వ్యాఖ్యలు?




టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నేటి రోజుల్లో కోహ్లీ క్రికెట్లో ఎలా అయితే స్టార్ గా కొనసాగుతూ వున్నాడో..ఇక సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవడంలోనూ సోషల్ మీడియా స్టార్ గా కూడా కొనసాగుతూ ఉన్నాడు అని చెప్పాలి. తన అటు తీరుతో యాటిట్యూడ్ తో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న కోహ్లీ.. మిగతా స్టార్ క్రికెటర్లతో పోల్చి చూస్తే రికార్డుల విషయంలోనే కాదు ఫాలోవర్ల విషయంలో కూడా అందనంత దూరంలో ఉన్నాడు. అయితే విరాట్ కోహ్లీ ఎప్పుడు బ్యాట్ పట్టుకుని మైదానంలోకి దిగిన పరుగుల వరద పారిస్తూ ఉంటాడు. ఇక అతను బ్యాటింగ్ చేస్తున్నాడు అంటే చాలు ప్రత్యర్థి బౌలర్లు సైతం భయపడిపోతూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఇలా కోహ్లీ తన బ్యాటింగ్ ఎలా అయితే వార్తల్లో నిలుస్తూ ఉంటాడో.. కొన్ని కొన్ని సార్లు వివాదాలతో కూడా వార్తలో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటాడు. ప్రత్యర్థులతో ఇప్పటివరకు విరాట్ కోహ్లీ గొడవలు పడిన సందర్భాలు చాలానే ఉన్నాయి అని చెప్పాలి. అయితే ఐపీఎల్లో అప్పటి లక్నో టీం మెంటర్ గౌతమ్ గంభీర్, ఆ జట్టు బౌలర్ నవీన్ ఉల్ హక్ తో కోహ్లీ గొడవ ఎంత వివాదాస్పదమైందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే ఈ గొడవ తర్వాత గంభీర్, కోహ్లీ ఎప్పుడు ఎదురుపడిన కూడా అందరూ ఏం జరుగుతుందో అని కళ్ళు పెద్దవి చేసి మరి చూసేవారు. ఇక నవీన్ ఉల్హాక్, కోహ్లీ ఎదురుపడినప్పుడు కూడా ఇదే జరిగేది కానీ ఇటీవలే ఐపీఎల్లో మాత్రం గంభీర్, నవీన్ ఉల్ హక్ లను కోహ్లీ హగ్ చేసుకున్నాడు. మన మధ్య ఇక గొడవలు ఏం లేవు అన్నట్లుగా మాట్లాడుకున్నారు.

## ఇలా ఆడితే ఇంకేం జరుగుతుంది మరి?




ఆస్ట్రేలియా జట్టులో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్న మ్యాక్స్ వెల్ పేరు వింటే ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో గుబులు పుడుతూ ఉంటుంది ఎందుకంటే అతను బ్యాటింగ్లో సృష్టించే విధ్వంసం అలాంటిది అయితే మ్యాక్స్ వెల్ క్రీజులో కుదురుకున్నాడు అంటే ఎంతటి విధ్వంసాన్ని సృష్టించగలడు అనే విషయాన్ని గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వరల్డ్ కప్ టోర్నీలో అందరికీ చూపించాడు.ఒకవైపు కాలు గాయం వేధిస్తున్నప్పటికీ.. కనీసం నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ అతను వీరోచితంగా పోరాడి.. డబుల్ సెంచరీ చేసిన తీరు ఇక క్రికెట్ ప్రపంచాన్ని మొత్తం ఫిదా చేసేసింది. ఏదైనా చిన్న గాయం అయితేనే ఆటగాళ్లు మైదానం వీడి వెళ్ళిపోతూ ఉంటారు. అలాంటిది మ్యాక్స్ వెల్ తొడ కండరాలు పట్టేస్తూ తీవ్రమైన నొప్పి వేధిస్తున్న.. నడవలేని పరిస్థితిలో ఉన్న క్రీజులో నిలబడి సిక్సర్లు ఫోర్ లతో చెలరేగిపోయారు. ఏకంగా పూనకం వచ్చినట్లుగా ఊగి పోయి డబుల్ సెంచరీ చేశాడు. ఆ ఇన్నింగ్స్ ని ఎప్పటికీ క్రికెట్ ప్రేక్షకులు మర్చిపోలేరు. అలాంటి మ్యాక్స్ వెల్ ఇక ఇప్పుడు ఐపీఎల్ లో మాత్రం చెత్త ప్రదర్శనలతో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. జట్టు విజయాల్లో కీలక పాత్ర వహిస్తాడు అనుకుంటే.. కనీసం పరుగుల ఖాతా కూడా తెరవకుండానే ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నాడు. ఇటీవల వాంకడే వేదికగా ముంబై జట్టుతో జరుగుతున్న మ్యాచ్లో కూడా ఆర్సిబి ప్లేయర్లు మరోసారి విఫలమయ్యారు. గత మ్యాచ్లో సెంచరీ కొట్టిన విరాట్ కోహ్లీ ఈసారి తక్కువ పరుగులకే వికెట్ కోల్పోగా.. మ్యాక్స్ వెల్ మరోసారి డక్ అవుట్ అయ్యాడు. నాలుగు బంతులు ఆడిన మ్యాక్సీ ఒక్క పరుగు కూడా చేయకుండానే వికెట్ కోల్పోయాడు.

## సంజూకి బిగ్ షాక్..

## ఇంకోసారి జరిగితే నిషేధమే?



2024 ఐపిఎల్ సీజన్ లో ఎలాంటి అంచనా లేకుండా బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టు.. అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది అన్న విషయం తెలిసిందే అంచనాలకు మించి రాణిస్తుంది.ప్రత్యర్థి ఎవరైనా సరే చిత్తుగా ఓడిస్తూ.. వరుస విజయాలు సాధిస్తూ దూసుకుపోతుంది ఇప్పటివరకు ఐదు మ్యాచ్లు ఆడిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కేవలం ఒకే ఒక్క మ్యాచ్లో మాత్రమే పరాజయం పాలు అయింది మిగతా నాలుగు మ్యాచ్లలో కూడా ఘన విజయాన్ని సాధించి అటు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుంది అని చెప్పాలి.అయితే ఇటీవల గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ సేన ఓటమిపాలు అయింది. నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ పోరులో చివరికి రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ ముందు ఉంచిన టార్గెట్ ను చేదించిన గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. కాగా గుజరాత్ ఇప్పటివరకు ఆరు మ్యాచ్లు ఆడగా కేవలం 3 మ్యాచ్ లలో మాత్రమే సాధించి పాయింట్లు పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది అని చెప్పాలి. అయితే ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి ఈ సీజన్లో మొదటి పరాజయాన్ని చవిచూసిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఇక ఇక ఇప్పుడు మరో బిగ్ షాక్ తగిలింది అన్నది తెలుస్తోంది. ఇలా గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమితో బాధలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ కి బిగ్ షాక్ ఇచ్చారు ఐపీఎల్ నిర్వహకులు. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఐపీఎల్ గవర్నమెంట్ కౌన్సిల్ 12 లక్షల ఫైన్ విధించింది. ఇటీవల గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్లో నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయనందుకు ఆయనకు ఈ జరిమానా పడింది.

## సింధుకు చుక్కెదురు

## ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం



ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది. జంబో బృందంతో చైనాకు చేరుకున్న భారత బ్యాడ్మింటన్ జట్టు.. రెండో రౌండ్‌కే చాప చుట్టేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఫామ్‌లోకి రావాలని ప్రయత్నిస్తున్న రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం పాలైంది. 69 నిమిషాల పాటు సాగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో పి.వి సింధు పోరాడినా ఓటమి తప్పలేదు. మ్యాచ్‌కు ముందు చైనా షట్లర్, ఆరో సీడ్ హన్ వీపై 5–0 క్లీన్ రికార్డుతో బరిలోకి దిగిన సింధు మూడు గేముల మ్యాచ్‌లో నిరాశపరిచింది. 18–21, 21–13, 17–21తో సింధు పోరాడి ఓడింది. ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌ను సింధు దూకుడుగా మొదలెట్టింది. 8–4తో ఆరంభంలోనే ఆధిక్యం దక్కించుకుంది. 14–8తో మరింత ముందుకెళ్లిన సింధు ఆ తర్వాత వరుస తప్పిదాలు చేసింది. సుదీర్ఘ ర్యాలీలతో సింధుపై పైచేయి సాధించిన చైనా షట్లర్ 15–15తో స్కోరు సమం చేసింది. గేమ్‌ను నియంత్రణలోకి తీసుకున్న హన్.. వెనక్కి తగ్గలేదు. 21–18తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లో సింధు ఎదురుదాడి చేసింది. దూకుడుగా ఆడుతూ పాయింట్ల వేట సాగించింది. దీంతో 16–8తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పుంజుకునేందుకు చైనా అమ్మాయి ఎన్ని ప్రయత్నాలు చేసినా సింధు జోరు తగ్గలేదు. 21–13తో రెండో గేమ్‌ను సింధు సొంతం చేసుకుంది. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. డిసైడర్‌లో సింధుకు మంచి ఆరంభం దక్కినా.. తెలుగు తేజం సద్వినియోగం చేసుకోలేదు. 8–4తో చైనా అమ్మాయి ముందంజలోకి వెళ్లింది. లాంగ్ ర్యాలీలతో దూకుడు ప్రదర్శించిన చైనీస్ షట్లర్ ఈ క్రమంలో తప్పిదాలు చేసింది. దీంతో 10–10తో స్కోరు సమమైంది. ఈ సమయంలో పుంజుకున్న హన్ 17–10తో భారీ ఆధిక్యం సాధించింది.

## ఒలింపిక్స్‌కు ముందే 90 అందుకోవాలని..




పారిస్ ఒలింపిక్స్‌కు ముందే 90 మీటర్ల మార్కును అందుకుంటాననే నమ్మకముందని భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా చెప్పాడు. "పారిస్ ఒలింపిక్స్‌కు ముందే 90 మీటర్ల దూరం అందుకునేందుకు ప్రయత్నిస్తా.అందుకు తగ్గట్లు సన్నద్ధమయ్యా. దక్షిణాఫ్రికా, టర్కీల్లో జరిగిన శిబిరాల్లో జావెలిన్ విసరడంపైనే కాక ఫిట్‌నెస్, బలం పెంచుకోవడంపై దృష్టి సారించా. దీని వల్లే బల్లెం విసిరే టెక్నిక్ కూడా మెరుగైంది. సహచర ఆటగాడు కిశోర్ జెనా కూడా గొప్పగా రాణిస్తున్నాడు. నాకంటే ముందే అతడు 90 మీటర్లు అందుకున్నా ఆశ్చర్యపోవక్కర్లేదు" అని చోప్రా అన్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడంతో తన ఆత్మవిశ్వాసం ఎన్నో రెట్లు పెరిగిందని.. ఈ స్ఫూర్తితోనే పారిస్‌కు వెళ్తున్నట్లు నీరజ్ పేర్కొన్నాడు. "టోక్యో క్రీడల తర్వాత ఆత్మవిశ్వాసం ఎంతో పెరిగింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ, రజతాలు సాధించా. డైమండ్ లీగ్ ట్రోఫీ నెగ్గా. ఆసియా క్రీడల స్వర్ణమూ గెలిచా" అని నీరజ్ చెప్పాడు. 2022 స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో చోప్రా కెరీర్‌లో ఉత్తమంగా 89.94 మీటర్ల దూరాన్ని అందుకున్నాడు. ఆ నిర్ణయం అథ్లెటిక్స్‌కు మేలే చేసేదే: ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన అథ్లెట్‌కు రూ.41.60 లక్షలు బహుమతిగా ఇవ్వాలన్న ప్రపంచ అథ్లెటిక్స్ నిర్ణయాన్ని నీరజ్ స్వాగతించాడు. ఇది అథ్లెట్లకు మేలు చేసే విషయమని చెప్పాడు. "ఆదాయ పరంగా చూసుకుంటే ఫుట్‌బాల్, టెన్నిస్‌లో ఉన్నంత డబ్బు అథ్లెటిక్స్‌లో లేదు. పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి గెలిచిన అథ్లెట్స్‌కు ఒక్కొక్కరికి రూ.41.60 లక్షల నగదు బహుమతి ఇవ్వాలని ప్రపంచ అథ్లెటిక్స్ నిర్ణయం సంతోషాన్ని ఇస్తోంది" అని నీరజ్ పేర్కొన్నాడు.

# రేవంత్ రెడ్డివి అన్నీ తాల్ బోల్ మాటలు

## సోయిలేకుండా హామీలు ఇచ్చారు
## డిక్లరేషన్లు మాటలకే పరిమితం అయ్యాయి
## కల్యాణలక్ష్మి పిల్లలు పుట్టాక వస్తుంది



ఇప్పుడు లంకెబిందెలు ఉన్నాయని వచ్చా.. ఉత్త బిందెలే ఉన్నాయి అని రేవంత్ అంటున్నారు
కాంగ్రెస్ కి వచ్చే 40 సీట్లతో రాహుల్ ఎలా ప్రధాని అవుతారు.
వచ్చేది సచ్చేది లేదు.
ఈటల రాజేందర్,
మల్కాజ్ గిరి మినీ ఇండియా.
ఇతర రాష్ట్రాల వారే కాకుండా.. తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల వారు ఇక్కడ ఉంటారు.
ఆలోచనాపరులలని బీజేపీ పార్లమెంట్ అభ్యర్ధి ఈటల రాజేందర్ అన్నారు..
రేవంత్ రెడ్డి తాల్ బోల్ మాటలకు గ్రామాల ప్రజలు వంగిపోయారు.
మహిళల, రైతు, యువకుల, విద్యార్థుల డిక్లరేషన్ ఇచ్చారు.
ఇలాంటి హామీలు ఇస్తున్నప్పుడు చర్చ పెట్టే భాద్యత మేధావుల మీద ఉంటుంది. అమలు అవుతాయా కావా చర్చ పెట్టాల్సి ఉండే, కానీ ఆపని జరగక ప్రజలు మోసపోయారు.
కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలు ఇస్తున్నారు. దానికి తోడు తులంబంగారం ఇస్తా అన్నారు రేవంత్.. అమ్మాయి పెళ్లికి ఆసరాగా తల్లిదండ్రులకు పెళ్లిపీటల మీద ఇస్తామన్న లక్ష రూపాయల చెక్కులే పిల్లలు పుట్టాక వస్తున్నాయి.
ఈ హామీలు చూసి మాజీ ఆర్థిక మంత్రిగా పిచ్చొన్ని అయిపోయిన.
పెన్షన్లు సగ్గంగా ఇవ్వలేక పోతున్నాం.కోటిన్నర మంది మహిళలు ఉంటారు వారికి నెలకు 2500 ఇస్తే 40 వేల కోట్లు సంవత్సరానికి కావాలి. ఎలా సాధ్యం. ఎవరన్నా ప్రశించారా ?
రైతుబంధు ఇవ్వాలంటే అన్నీ ఖర్చులు దిగ్బంధం చేస్తే తప్ప గత ప్రభుత్వం ఇవ్వలేక పోయింది.
రేవంత్ రైతులకు 15000, కౌలు రైతులకు 12000 ఇస్తా అన్నారు.
సోయి ఉండి హామీలు ఇచ్చారా ?
ఇప్పుడు లంకెబిందెలు ఉన్నాయని వచ్చా.. ఉత్త బిందెలే ఉన్నాయి అని రేవంత్ అంటున్నారు.
తెలంగాణ వచ్చిన నాడు మద్యం ఆదాయం 10,700 కోట్లు.. ఈనాడు అది 45 వేల కోట్లు.
ఈ ఆదాయం కోసం ఎంతో మంది మహిళల పుస్తెల తాళ్ళు తెగిపడ్డాయి. అయినా ఆ ఆదాయం వస్తేనే జీతాలు, పెన్షన్లు వస్తున్నాయి.
ఇలాంటి రాష్ట్రంలో ఇన్ని హామీలు ఇచ్చారు.
ఒక్క ఫ్రీ బస్ తప్ప ఏ హామీ అమలు కావడం లేదు.
మళ్లీ ఇప్పుడు వచ్చి 17 ఎంపీ సీట్లు గెలిపిస్తే హామీలు అన్నీ అమలు చేస్తా అని అంటున్నారు.
మనం ఏమన్నా పిచ్చోళ్ళల కనిపిస్తున్నామా ?
40 సీట్లు వచ్చే రాహుల్ ఎలా ప్రధాని అవుతారు.
వచ్చేది సచ్చేది లేదు.
మోదీ ఏనాడు అబద్ధపు వాగ్దానాలు ఇవ్వలేదు.
370 రద్దు చేస్తాం అన్నారు. కాశ్మీరు ను భారత్ లో అంతర్భాగం చేశారు.
500 ఏళ్ళ నాటి కలను సాకారం చేసి.. అయోధ్య రామమందిరం నిర్మాణం చేసి భారతజాతికి అంకితం చేశారు.
భారత ఆత్మగౌరవం బావుటా ఎగురవేసిన బిడ్డ మోదీ . సుబిక్ష సుసంపన్న భారత దేశం కోసం మళ్లీ ప్రధాని కావాలని దేశ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.
మల్కాజిగిరి ప్రజల ప్రేమకు ముద్దుడైన ప్రధాని.
అప్ జరూర్ జీతేగా జీత్ కే ఆవో అని చెప్పారు.
ఇది కొత్తగా ఏర్పడ్డ సిటీ.. ఇక్కడ రోడ్లు, డ్రైనేజీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇలా అనేక సమస్యలు ఉన్నాయి వాటిని తీర్చడానికి నాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.
మీకోసం మోదీ దగ్గర నుండి నిధులు తీసుకువస్త.
రేవంత్ ఇచ్చిన హామీల అమలకు కొట్లడతా.
రెండు భాద్యతలు నిర్వహిస్తా.
నేను మీకు మచ్చ తెను.
నేను అనుభవించిన బాధ ఈనాడు పిల్లలు అనుభవించ వద్దు అని మొదటి ఆర్థిక మంత్రిగా సన్నబియ్యం పథకం తెచ్చింది నేను.
హైదరాబాద్ లో హాస్టల్స్ ఉండడం వల్ల ఆ కులాల్లో ఉన్న పిల్లలు పెద్ద చదువులు చదువుకున్నారు. ఆ ఉద్దేశ్యంతోనే 72 కులాలకు హాస్టల్ భవనాలు మంజూరు చేశాం. వారికి హైదరాబాద్ లో ఒక అడ్డా ఉండాలి అని ఈ భావనలు ఇచ్చాం. 40 రోజులు అసెంబ్లీలో మీటింగ్ పెట్టి బీసీ కులాల సమస్యలు తెలుసుకున్నాం. అందులో భాగమే కుల సంఘాల భవనాలు,250 రెసిడెన్షియల్ స్కూల్స్.
కరోనా పేషంట్ దగ్గరికి వెళ్ళిన మొదటి మంత్రిని నేను.
మల్కాజిగిరి అభివృద్ధి కోసం, ఈ ప్రజల ఆత్మగౌరవం కోసం, రేపటి రాష్ట్ర భవిష్యత్తు కోసం నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాను.

# లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం




కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహాకారంతో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్.
కొత్త విద్యా సాగర్,డాక్టర్. ప్రభాకర్ ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు..ఈ సందర్భంగా సుమారు120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 మందికి కంటి ఆపరేషన్ కోసం
రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించారు..ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ - రమ్య, లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ - రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గండ్ర దిలీప్ రావు, క్లబ్ నాయకులు ఎలిమిల్ల ఉషా కిరణ్, గుంటుక సురేష్ బాబు, ఎలిశెట్టి భూమరెడ్డి,పడాల నారాయణ గౌడ్, గుంటుక మహేష్, ఎలిమిల్ల రామ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం
## విద్యార్థులను అభినందించిన డిజీఎం

ఎమ్మిగనూరు ఏపీ లో 2023-2024 విద్య సంత్సరం లో ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకెండ్ ఇయర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఫస్ట్,సెకెండ్ ఇయర్ ఫలితాలలో నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి టౌన్ టాపర్స్ గా నిలిచారు. ద్వితీయ సంత్సరం ఎంపీసీ గ్రూప్ లో జీ సమీరా 989/1000, ఎల్ సాయి అనిల్ కృష్ణ 987/1000, కే సోని సౌభాగ్య 975/1000, ఎల్ ఇస్మాయిల్ జబియుల్లా 972/1000, యూ భావన శ్రీ 965/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ద్వితీయ సంత్సరం బైపీసీ గ్రూప్ లో కే రమ్య శ్రీ 975/1000,తులసి 961/1000 మార్కులు సాధించి టౌన్ తాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం ఎంపీసీ లో ఎస్ హేమ ప్రియ 464/470, జీ గాయత్రి 463/470,ఎస్ శివాని 462/470 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం బైపీసీ గ్రూప్ లో పీ నిఖిత శ్రీ 431/440, అబ్దుల్ గౌసీయ అంజుం 420/440 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ,తల్లిదండ్రులు,అధ్యాపక బృందానికి నారాయణ కళాశాల డిజీఎం గోవర్దన్ రెడ్డి, డీన్ ఆంజనేయ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి, ఎమ్మిగనూరు నారాయణ కళాశాల ఏజీఎం రమణా రెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ బాబా లు అభినందించారు.

# వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి

వరంగల్, ఏప్రిల్ 12వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా వాసి, మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, అధినేతతో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.
రాజయ్య పేరు ప్రచారం
వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ టిక్కెట్ రాజయ్యతో పార్టీ అధినేత కేసీఆర్ చర్చలు జరిపినట్లు సమాచారం. చర్చ అనంతరం పార్టీ కండువా కప్పి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా రాజయ్య ప్రకటించే అవకాశం ఉంది.

# ఇంటర్ ఫెయిల్ కావడంతో విషం తాగి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మదనపల్లె ఇంటర్ ఫెయిల్ కావడం జీర్ణించుకోలేక, ఓ విద్యార్థిని విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల కథనం మేరకు.. రామసముద్రం మండలం, ఆర్. నడింపల్లి పంచాయతీ, శ్రీరాములవారిపల్లికి చెందిన బి.స్వాతి(17), మదనపల్లిలోని వెంకటరెడ్డి సిద్దార్థ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్ చదువుతోంది. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్వాతి ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపం చెందింది. ఆవులకు పిడిదలు రాకుండా కొట్టే మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి విద్యార్థినిని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్

## నారా లోకేష్ ఫోన్ ను ట్యాపింగ్ చేసినట్లు అలర్ట్ మెసేజ్
## బయట పెట్టిన యాపిల్ సంస్థ సాంకేతిక పరిజ్ఞానం
## తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఈ ట్యాపింగ్
## ఫోన్ ట్యాపింగ్ కు అధికారుల సహకారం
## దేవినేని ఉమా మహేశ్వర రావు

విజయవాడ జగన్ రెడ్డికి ఎన్నికల్లో ఓడిపోతానన్న భయం పట్టుకుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. తాడేపల్లి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయం నుండి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే జగన్ ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూస్తున్నారన్నారు.. ప్రతిపక్ష నేతలు, ఎలక్షన్ కమిషన్ అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్
175 నియోజకవర్గాల్లో ప్రనిత్ రావ్ లను ఏర్పాటు చేసుకుని తాడేపల్లి కేంద్రంగా అత్యాధునిక టెక్నాలజీతో ఫోన్లు ట్యాప్ చేయిస్తూ జగన్ రెడ్డి జనం వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడతున్నాడని దేవినేని మండిపడ్డారు. దీన్ని అనాడే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బయట పెట్టినట్లు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లపై వెంటనే జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.
అధికారుల అండతో ఫోన్ ట్యాపింగ్
తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపణల్లో అధికారులు కటకటాల్లోకి వెలుతున్నా... జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్న ఈ చీఫ్ సెక్రటరీ, డీజీపీ, అడిషనల్ డీజీ, డీఎస్పీలు: నరేంద్రరెడ్డి, రవీంద్రా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి లు ఫోన్ ట్యాపింగ్ కు సహకరిస్తున్నారని దేవినేని ఉమా ఫైర్ అయ్యారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ పై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఎంపీ కనక మేడల ఫిర్యాదు చేసినట్లు దేవినేని తెలియజేశారు. ముందే శాసన సభ, శాసన మండిలిలో ఫోన్ల ట్యాప్ల పై ప్రశ్నించినట్లు గుర్తు చేశారు.
వైసీపీ మంత్రుల ఫోన్లు కూడా ట్యాపింగ్...
అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సాఫ్ట్ వేర్ తో తాడేపల్లి ప్యాలెస్ నుండి వైసీపీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారన్నారు. వైసీపీ మంత్రలు గుడివాడ అమర్ నాథ్ , రామచంద్రారెడ్డి, మరి కొంత మంది ఎమ్మెల్యేలు తమ ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు చెప్పినా ఈ ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదన్నారు. వైసీపీ నేతల రహస్య వివరాలను కూడా ఫోన్ ట్యాపింగ్ లతో జగన్ రెడ్డి తెలుకుంటున్నారని విమర్శించారు.
టీడీపీ వర్క్ షాప్ లో వివరాల చోరికి యత్నం
విజయవాడలో జరిగిన టీడీపీ వర్క్ షాప్ లో వివరాలను సేకరించి జగన్ రెడ్డికి పంపేందుకు కానిస్టేబుల్ విశ్వేశ్వరరావును జగన్ తొత్తులుగా పనిచేస్తున్న ఉన్నత అధికారులు పంపారాని... అతన్ని టీడీపీ నాయకులు పట్టుకున్నారన్నారు. ఇలా జగన్ రెడ్డి అధికారులను అడ్డుపెట్టుని చంద్రబాబు, పవన్ కళ్యాన్, పురంధేశ్వరి, న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. ఇలాంటి చర్యలు దేశ సమగ్రతను, వ్యక్తుల గోప్యతకు భంగం కలిగిస్తుందన్నారు.
ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతున్న అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి
ఫోన్ ట్యాపింగ్ లపై సజ్జల, ధనుంజయర్ రెడ్డి, సీఎస్ జవర్ హరెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, అడిషనల్ డీజీ సీతారామాంజనేయులు వెంటనే సమాధానం చెప్పాలన్నారు. జగన్ రెడ్డి కోసం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా.. ఫోన్ ట్యాపింగ్ కు సహకరిస్తున్న అధికారులపై ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అధికారులతో రాష్ట్ర ప్రజల వ్యక్తిగత గోప్యతకు భద్రత ఉండదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలన్నారు. ఇటు వంటి అధికారలను ఎన్నికల విధులకు దూరంగా ఉంచి రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి
## రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శు క్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా,డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వృద్ధుల కోసం ప్రత్యేకసంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లోవృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయూయాల ని,టాస్కా కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసేందుకు వీలుగా వృద్ధులకు ప్రత్యేక క్యూ సదుపాయం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి వికాస్ రాజ్ కు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శులు బోబ్బాటి కరుణ,విట్ఠల్,రాజ్ గోపాల్ చారి,కోరుట్ల అధ్యక్షత పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు ఓజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,జిల్లా,డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు తనిఖీ చేసిన ఏపీఓ వెంకటేశ్వర్లు




పత్తికొండ మండల పరిధిలోని హోసూరు గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమలేష్ ఆధ్వర్యంలో ఏపిఓ వెంకటేశ్వర్లు , టెక్నికల్ అసిస్టెంట్ హేమ్లు నాయక్ లు ఉపాధి పనులను తనిఖీలు చేసి ఉపాధి పనుల గురించి కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం గురించి ఉపాధి కూలీలతో ఏపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కొక్క వ్యక్తి ఒక మీటర్ లోతు, ఒక మిటర్ వెడల్పు, ఒక మీటర్ పొడవు కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయలు కనీస వేతనం పడుతుందని దీనిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు పని ప్రదేశంలో ఉదయం ఆరు గంటల కు మొదటిసారిగా హాజరు తీసుకొని, నాలుగు గంటల సమయం తర్వాత రెండోసారి హాజరు తీసుకుని, పని ప్రదేశంలోనే నాలుగు గంటల సమయం కేటాయించాలని తెలియజేశారు.. ప్రతి ఒక్క కుటుంబానికి పనులు కల్పిస్తామని తెలియజేశారు.ప్రతి ఒక్క కూలి తప్పకుండా కనీస వేతనం పొందే విధంగా మేటీలు కూలీలకు అవగాహన కల్పించి వారి ద్వారా పనులు జరిపించాలని తెలియజేశారు..

# మెదక్ ఎంపీ స్థానానికి... గజ్వేల్ నుంచి ప్రచార శంఖారావం

ప్రజ్ఞాపూర్ లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు లకు అపూర్వ స్వాగతం పలికిన గజ్వేల్ ప్రజలు.

మొదటిసారి అభ్యర్థి నీలం మధు గజ్వేల్ కు రాకతో బాణాసంచా కాల్చి స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

లిబీసీ బిడ్డ నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించండి మంత్రి కొండా సురేఖ







ఉమ్మడి మెదక్ జిల్లా ఏప్రిల్ 12 ప్రజాబలం ప్రతినిధి:పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మెదక్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ప్రచారానికి శంఖారావం పూరించింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్- హరిత హెూటల్ నుంచి శోభ గార్డెన్ వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ, మైనంపల్లి హనుమంతరావు ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మొదటిసారి ఎంపీ అభ్యర్థి నీలం మధు గజ్వేల్ కు రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రోడ్డు పొడవున బాణాసంచా కాల్చి జై నీలం మధు.. కాంగ్రెస్ నినాదాలు ఇచ్చారు. మంత్రి సురేఖ గారు ఓపెన్ టాప్ జీబ్ లో అభ్యర్థితో కలిసి మంత్రి ప్రచారం నిర్వహించారు. భారీ ఎత్తున వాహనాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి, సంగారెడ్డ డీసీసీ అధ్యక్షులు, చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నర్సాపూర్ నియోజికవర్గ ఇంచార్జ్ రాజీ రెడ్డి, దుబ్బాక ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

## కలియుగ దైవం వీరాంజనేయ స్వామి హనుమాన్ మాల వేసుకున్న గడ్డం ప్రశాంత్ కుమార్ .




మెదక్ తూప్రాన్ ప్రజాబలం న్యూస్ :-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పెద్ద చెరువు పచ్చని పంట పొలాల వెలసిన స్వయంభు వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం నాడు హనుమాన్ మాల గురు స్వామి శలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి హనుమాన్ మాల ధరించిన గడ్డం ప్రశాంత్ కుమార్, మల్లికార్జున్ గౌడ్ , బాయికాడి వెంకటేష్, నాగరాజు, రేపల్లె యాదగిరి, సతీష్, దయానంద్, లడ్డు, బిట్టు ప్రవీణ్, కిషోర్, 30 మంది స్వాములు. అనంతరం ఆత్రేయ శర్మ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కలియుగ దైవమని , దుష్టశిక్ష నివారకుడని మానవ మనుగడకు హనుమాన్ మాలదరణ ఎంతో ఉపయోగపడుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో క్రమంలో శేఖర్, అజయ్, బాల చారి, సతీష్, యాదగిరి, రేపల్లె నాగరాజు , బండ నాగరాజు, బాబు గౌడ్ రోహిత్ గౌడ్, హనుమాన్ స్వాములు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 25లోపు ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 12తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను త్వరలోనే విడుదల చేయనున్నారు. ప్రస్తుతం మూల్యాంకన ప్రక్రియ పూర్తికాగా.. తప్పులు దొర్లకుండా ఉండేందుకు మరోసారి జవాబుపత్రాలను పరిశీలిస్తున్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈసారి పరీక్షలకు దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. పరీక్షల ప్రక్రియ ముగియడంతో జవాబు పత్రాల మూల్యాంకనంపై ఇంటర్ బోర్డు దృష్టి సారించింది. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభంకాగా.. పేపర్ వాల్యుయేషన్ వేగంగా సాగుతోంది. మూల్యాంకన ప్రక్రియను మొత్తం నాలుగు దశల్లో కొనసాగుతోంది. ఇప్పటికే మొదటి విడత వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తి అయింది. ప్రస్తుతం రెండో విడత వాల్యుయేషన్ నడుస్తుంది. ఈ నెలాఖారులోపు నాలుగు విడుతలను పూర్తి చేసేలా ప్లాన్ రూపొందించారు అధికారులు. జవాబు పత్రాల మూల్యాంకనంలో సిబ్బంది ఎలాంటి తప్పులు చేయవద్దని ఇంటర్ బోర్డు హెచ్చరించింది. గత అనుభవాల దృష్ట్యా.. ఈసారి ఎలాంటి వాటికి అవకాశం ఇవ్వొద్దని సూచించింది. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా జవాబు పత్రాలను పరిశీలించిన తర్వాతే.. మార్కులను ఎంట్రీ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేసింది. వాల్యుయేషన్ ప్రక్రియను మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేక అధికారులను కూడా నియమించింది. ఈసారి కొత్తగా సంగారెడ్డి జిల్లాలోనూ వాల్యుయేషన్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తంగా చూస్తే గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సాధ్యమైనంత త్వరగా ఫలితాల విడుదల ప్రక్రియను పూర్తి చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. దేశంలో సార్వత్రిక ఎన్నికల కారణంగా.. ఈసారి ఇంటర్ పరీక్షల మూల్యాంకాన్ని త్వరగా పూర్తిచేసి, ఫలితాలను కూడా త్వరగా విడుదల చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయత్నిస్తోంది. ఎంసెట్?తో పాటు ఇతర పరీక్షల దృష్ట్యా వీలైనంత త్వరగా వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని చూస్తోంది. వీలైతే ఏప్రిల్ మూడోవారం లేదా చివరి వారంలో ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. మొత్తానికి ఏప్రిల్ 25లోపు ఇంటర్ ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

## మేమే కింగ్ మేకర్లం..

హైదరాబాద్, ఏప్రిల్ 12 లోక్‌సభ ఎన్నికల తర్వాతకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చక్రం తిప్పుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నమ్మకంగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ .. లోక్ సభ ఎన్నికల తర్వాత ఏమైనా జరగవచ్చన్నారు. కేంద్రంలో అటు కాంగ్రెస్ కూటమికి.. ఇటు ఎన్డీఏ కూటమికి మెజార్టీ వచ్చే పరిస్థితులు లేవన్నారు. అందుకే బీఆర్ఎస్, పది పన్నెండు సీట్లలో గెలిస్తే.. కేంద్రంలో కీలక పాత్ర పోషించవచ్చన్నారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త తానే ఎంపీ అభ్యర్థి అన్నట్లుగా పోరాడాలని సూచించారు.అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చునని కేటీ?ర్ అన్నారు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు.విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ మల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## మూడు పార్టీల నేతలు చర్చలు

విజయవాడ, ఏప్రిల్ 12 టీడీపీ అధినేత చంద్రబాబుతో కూటమి నేతలు భేటీ అయ్యారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి , ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జీ సిద్దార్థ్ నాథ్ సింగ్, బీజేపీ నేతలు అరుణ్ సింగ్, ఇతర సీనియర్ నేతలు ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబుతో భేటీ అయ్యారు. మరోవైపు, కోయంబత్తూరు పర్యటన ముగించుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సైతం ఈ భేటీకి హాజరయ్యారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రచార శైలి, భవిష్యత్ కార్యాచరణ, క్షేత్ర స్థాయి పరిస్థితులపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అంతకు ముందు పవన్ కల్యాణ్, పురంధేశ్వరి, బీజేపీ నేతలకు చంద్రబాబు ఘన స్వాగతం పలికారు. దీంతో పాటు అనపర్తి, ఉండి తదితర స్థానాలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అలాగే, పొత్తు నేపథ్యంలో ఇప్పటికే స్థానాలు ఫైనల్ కాగా.. పరస్పరం మార్పు కోరుకుంటున్న కొన్ని స్థానాలపైనా ఈ భేటీలో చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అటు, ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నారు. 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర' పేరుతో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలోని నియోజకవర్గాల్లో పర్యటనలు కొనసాగుతాయి. కదిరిలో శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం యాత్రను ప్రారంభిస్తారు. బస్సు యాత్ర ఏప్రిల్ 13న శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో, ఏప్రిల్ 14న బనగానపల్లె, ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల్లో యాత్ర సాగనుంది. ఏప్రిల్ 15న పాణ్యం, నందికొట్కూరు, కర్నూలు, ఏప్రిల్ 16న కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో బాలకృష్ణ పర్యటించనున్నారు. ఈ నెల 17న పత్తికొండ, ఆలూరు, రాయదుర్గ్ ప్రాంతాల్లోనూ పర్యటిస్తారు. మూడోసారి హిందూపురం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్నారు బాలకృష్ణ. 1985 నుంచి ఎన్టీఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న హిందూపురం నుంచి హ్యాట్రిక్ ఖాయమని బాలకృష్ణ అంచనా వేసుకుంటున్నారు. బాలకృష్ణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసే అవకాశం ఉంది. ఈ నెల 25 నుంచి ఉత్తరాంధ్రలో చేపట్టనున్న ప్రచారంలో ఆయన పాల్గొననున్నారు. 19వ తేదీన హిందూపురంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు. హిందూపురంలో బాలకృష్ణను ఓడించడానికి ఇంఛార్జీ మంత్రి పెద్దిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఆయన హిందూపురంలో వైసీపీని గెలిపించడాన్ని సవాల్ గా తీసుకున్నారు. టీడీపీకి బలమైన ఓటు బ్యాంక్ ఉన్న హిందూపురం పట్టణం, చిలమత్తూరు మండలాల్లో టీడీపీ నేతల్ని చేర్చుకుంటున్నారు.హిందూపురం నియోజకవర్గంటీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ ఓటమన్నది లేకుండా ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులు ఇక్కడి నుంచి పోటీ చేసి గెలుపొంది అసెంబ్లీకి వెళ్లారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు హిందూపురం నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన తర్వాత నందమూరి హరికృష్ణ కూడా ఎమ్మెల్యేగా ఇక్కడి నుంచి గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ రెండుసార్లు గెలిచారు. బాలకృష్ణ కూటమికి స్టార్ క్యాంపెయినర్ కావడంతో మూడు పార్టీల తరఫున ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయి.

## మీ ఓటు ఎవరికి...

## వైఎస్ హంతకులుకా... నాకా... షర్మిల ప్రశ్న

కడప, ఏప్రిల్ 12 హంతకులకు సీటు ఇవ్వడం వల్లే తాను కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రకటించారు. ఈ ఎన్నికల్లో న్యాయం ఒకవైపు ..అధర్మం మరోవైపు ఉన్నాయని, ధర్మ పోరాటం ఒకవైపు, డబ్బు,అధికారం మరోవైపు ఉన్నాయన్నారు. కడప ఎంపీగా న్యాయం కోసం పోరాడే షర్మిలను గెలిపిస్తారా.. హంతకుడు అవినాష్ రెడ్డిని గెలిపిస్తారో ప్రజలే తేల్చుకోవాలన్నారు. పులివెందులలో ఆమె సునీతతో కలిసి ప్రచారం నిర్వహించారు. న్యాయం ఒకవైపు ..అధర్మం ఒకవైపు ..ధర్మ పోరాటం ఒకవైపు...డబ్బు,అధికారం ఒకవైపు ఉన్నాయన్నారు. న్యాయం కోసం పోరాడే షర్మిలను గెలిపిస్తారా ? హంతకుడు అవినాష్ రెడ్డిని గెలిపిస్తరా అని ప్రజల్ని ప్రశ్నించారు. ప్రజలు తీర్పు చెప్పే సమయం ఆసన్నమయ్యిందమని వైఎస్ఆర్,వైఎస్ వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయన్నారు. ప్రజలు తీర్పు చెప్పే సమయం ఆసన్నమయ్యిందని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ఆర్, వైఎస్ వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయని, సొంత బాబాయిని నరికి చంపితే తన అన్నయ్య జగన్ హంతకులను కాపాడుతున్నారని షర్మిల ఆరోపించారు. వైఎస్సార్, వివేకానంద రెడ్డిలు ఈ జిల్లా బిడ్డలని, మేము కూడా మీ ఇంటి బిడ్డలమని షర్మిల తెలిపారు. వైఎస్ఆర్ కి ఈ గడ్డ అంటే ఎంతో ప్రేమని, జీవించినంతకాలం ఇక్కడి ప్రజల కోసమే జీవించారన్నారు. తాను ఉన్నంతకాలం ఇక్కడి ప్రజలకు సేవ చేశారన్నారు. వివేకానంద రెడ్డి సైతం ఇక్కడి ప్రజలకు సేవ చేవారన్నారు.

- వైఎస్ఆర్,వివేకా వంటి నాయకులు మళ్లీ దొరకడం కష్టమన్నారు. తన బాబాయి వివేకానంద రెడ్డి గొడ్డలి పోట్లకు బలయ్యారన్నారు. వివేకానంద రెడ్డి చనిపోయి ఐదేళ్లయినా ఇంత వరకు హంతకులకు శిక్ష పడలేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా ఆత్మ ఇవాల్టికీ ఘోషిస్తుందన్నారు. హత్య చేయించింది అవినాష్ రెడ్డి అని చెప్పడానికి ఆధారాలున్నా..ఇప్పటివరకు శిక్ష పడలేదని స్వయంగా సీఎం జగన్ హంతకులను కాపాడుతున్నారని షర్మిల ఆరోపించారుఅధికారం అడ్డుపెట్టుకొని దోషులను కాపాడుతున్నారన్నారు.

హంతకులను కాపాడటానికా ప్రజలు అధికారం ఇచ్చిందంటూ ప్రశ్నించారు. ఒక్క రోజు కూడా అవినాష్ రెడ్డి జైలు కి పోలేదని, హంతకుడు దర్జాగా బయట తిరుగుతున్నారని షర్మిల విమర్శించారు. ఈ అన్యాయాన్ని తట్టుకోలేకనే వైఎస్ఆర్ బిడ్డ ఇక్కడి నుంచి పోటీ చేస్తోందన్నారు. అధర్మాన్ని ఎదురించేందుకు ఎంపీగా నిలబడ్డానని, ఒకవైపు వైఎస్ఆర్ బిడ్డ ..మరోవైపు హత్యలు చేసిన అవినాష్ రెడ్డి ఉన్నారని.. ఓటర్లు ధర్మాన్ని గెలిపించాలని ఆమె కోరారు.ప్రచారంలో సునీత కూడా ప్రసంగించారు. ఎంపీగా గెలిచిన వ్యక్తులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని, ప్రజల కోసం పనిచేయకుండా ఎక్కడ తిరుగుతున్నారని వివేకా కుమార్తె సునీత ప్రశ్నించారు. కడప జిల్లా ప్రజలు న్యాయం వైపు ఉన్నామా.. అన్యాయం వైపు ఉన్నామా అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచన చేయాన్నారు. తప్పు చేసిన వాళ్లే భయపడతారని, తప్పు చేయకుంటే బయం ఎందుకని సునీత ప్రశ్నించారు. ధర్మం వైపు షర్మిల నిలబడిందని, ప్రజలు గెలిపించాలని సునీత కోరారు.

## కౌతాళంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం

## ఎమ్మెల్యే సతీమణిజయమ్మ,కూతురు ప్రియాంక రెడ్డి

కౌతాళంఅర్హులైన నిరుపేద కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమలతో ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్పి ప్రభుత్వం అని మా నాన్నను నాలుగో సారి ఆదరించి గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలే వైసిపి పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కూతురు ప్రియాంక రెడ్డి ఇంటింటి ప్రచారంలో పేర్కొన్నారు .శుక్రవారం మండలం కేంద్రం లో కౌతాళం కాలనీల్లో ఇంటింటా ప్రచారం వైసీపీ పార్టీ నాయకులు మండలా నాయకులు ప్రహ్లాద చారి, సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం ,దాట్ల సుబ్బరాజు, వడ్డే రాముడు, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగ శ్రీశ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో ఎమ్మెల్యే సతీమణి జయమ్మ, కూతురు ప్రియాంకమ్మ

యువ నేత వై ప్రదీప్ రెడ్డి సతీమణి సీతారామరెడ్డి కూతురు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.

వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే .బాలనాగిరెడ్డి మద్దతుగా ఉదయం మండల నాయకులతో కలిసి హనుమాన్ నగర్ ,పింజరిగేరి ,కబ్బేర్ ఏరియా, బయటికేరి మారెమ్మ గుడి, కాలనీల్లో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకు రావాలంటే మరొక్కసారి వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రహ్లాద చారి, ఎంపీపీ అమరేషప్ప , వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి కో ఆప్షన్ నెంబర్ మాబు సాబ్,సర్పంచ్ పాల దినకర్ ,తిక్కయ్య, సమాద్, వడ్డే రాముడు,రమణ గౌడ్ ,కుంబులూరు అనిల్ కుమార్, చౌదరి బసవ,భీమేష్, ఇద్రుశ్,తదితర నాయకులు, సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసీదులు వద్ద నామ ప్రచారం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం) ఖమ్మం బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట, బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సారి కూడా మీరే రావాలి.. మీరే కావాలని, మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ్, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్,తౌశిఫ్, అప్సర్, బాబీ, మసీదు ఇమామ్ రెహ్మాన్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అదే తీరు అదే జోరు?

### గూడెంలో మద్యం ప్రవాహం పై జోరుగా చర్చ
### ఆగ్రహం చేస్తున్న పలు రాజకీయ పార్టీ నేతలు
### జాడ లేని "ఆ" శాఖ!



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు బాదుడుతో మద్యం ఏరులై పారుతున్న చర్యలు తీసుకునే వారు కనిపించడం లేదు. గూడెం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మందుబాబుల జేబులకు చిల్లులు పడే విధంగా అదనపు బాదుడును పెంచుతూ మద్యాన్ని వ్యాపారంగా మలుచుకొని కోట్లకు పడగెత్తుతున్న వ్యాపారస్తుల పై ఉక్కు పాదం మోపి అధికారులు ఎక్కడా కాన రాకపోవడం శోచనీయం ప్రభుత్వ నియమ నిబంధనలు అనుగుణంగా ధరల పట్టికలు ఎక్కడ దర్శనం ఇవ్వకపోవడం, పలు రాజకీయ పార్టీ నాయకులు గూడెం వ్యాప్తంగా మద్యం దందాను అరికట్టాలని పలు సోషల్ మీడియా వ్యాప్తంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ అధికారులు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. అసలైన సిసలైన బ్రాండ్లన్నీ బెల్టు షాపులకు తరలిస్తూ అదనపు వసూళ్లతో జేబులు నింపుకుంటున్న మద్యం సిండికేట్ వ్యవస్థ పై ఉక్కు పాదం మోపి అధికారులు నిజాయితీతో పనిచేసే అధికారులు కొత్తగూడెంలో కనిపించకపోవడం విడ్డూరమంటూ గూడెంవ్యాప్తంగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ అన్న నాయకత్వంలో బెల్ట్ షాపులను నియంత్రిస్తామన్న వ్యాఖ్యలు మాటలకే పరిమితమవుతున్నాయా అధికారుల తీరుతో అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారా అక్కడ అడపాదడపాక వచ్చి దాడులు చేసి కొన్ని షాపులనే సీజ్ చేయడం ఏంటి అంటూ పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అన్ని షాపుల్లోనూ ఇదే దందా నడుస్తుంది కదా వాటన్నిటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు .ఒక ఒక్క షాపు నే సీజ్ సీట్ చేయటం ఏంటి అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోరుగా మద్యం దందా ఏరులై పారుతూ మూడు పువ్వులు 10 సీసాల అన్నట్టు సాగుతున్న కొత్తగూడెం మద్యం దందాపై మరింత ఉక్కు పాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు ఇప్పటికే ప్రజలు మద్యం కొనలేని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను రోడ్డుకు పడేవిధంగా ప్రవర్తిస్తున్నప్పటికీ మద్యానికి బానిసై అనే కుటుంబాలు బాధపడుతూ రోధిస్తున్న సంఘటనలు రోజువారీగా ఎన్నో చూస్తూనే ఉన్నాం. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు అదనపు బాదుడుతో ప్రతి సీసాపై అదనపు రేటును పెంచుతూ అసలు సిసలైన బ్రాండ్లను బెల్టు షాపులకు చేరవేస్తూ కొత్తగూడెంలో మద్యం సిండికేట్ అనుసరిస్తున్న విధానం సరైనది కాదంటూ పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ప్రతి షాపును తనిఖీ చేసి చర్యలు చేపట్టాలని పలు రాజకీయ పార్టీ నాయకులు కోరుతున్నారు

సిండికేట్ దందాను అరికట్టేది ఎవరు గూడెం మాఫియా నీ దందా నీదే ఎక్సైజ్ శాఖ జర దేఖో ?

కొత్తగూడెంలో సిండికేట్ దందాను అరికట్టే నాధుడే కరువయ్యారు. నా దందా నాదే నా మాఫియా నాదే అన్నట్టుగా బెల్ట్ షాపులో జోరు కనిపిస్తూ మందుబాబుల జేబులోలకు చిల్లుపడే విధంగా సిండికేట్ వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గూడెం లో జరుగుతున్న మద్యం దోపిడీని సిండికేట్ వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులతో పాటు ఉన్నతాధికారులు షాపులపై నిఘా పెంచి నిరంతర పర్యవేక్షణ పెంచి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి 500 మంది చేరికలు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 : మంచిర్యాల జిల్లాలోని నియోజకవర్గ పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నుండి 500 మంది కాంగ్రెస్ పార్టీ కి చేరారు.శుక్రవారం భీమారం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి,జిల్లా చెకుర్తి సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకుడు వెల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజీ జెడ్పిటిసి రాజ్ నాయక్,మాజీ సర్పంచ్,వార్డు సభ్యులు సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ నుంచి 500 మంది చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ నుండి జెడ్పిటిసి,మాజీ సర్పంచులు,వార్డ్ మెంబర్ సిన్సియర్ నాయకులు, సుమారు 500 మంది సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి రావటం జరిగింది తెలిపారు. అనంతరం పార్టీ లో చెరికైనా వారు మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మా వంతు కృషి చెస్తు,కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లాల ఓదెలు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం. జె జ్యువెలర్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ప్రజాబలం వివేకానంద నగర్ కాలనీ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎఎస్ రాజు నగర్ కాలనీ లో గల పి.ఎం. జె జ్యువెలర్ షాప్ లో జరిగిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్ మాధవరం రోజా దేవి.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, రవి ,జగదీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నివాసంలో పట్నం రెనిష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



ప్రజా బలం కెపిహెచ్బి : శుక్రవారం నాడు మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు రెనిష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వారి నివాసంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్

ప్రజాబలం కకుట్పల్లి ప్రతినిధి:శుక్రవారం నాడు కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రచార రథాలకు ప్రత్యేక్ పూజలు చేసి ప్రారంభించిన కూకట్పల్లి ఇంచార్జి బండి రమేష్. ,షేర్ సతీష్ రెడ్డి , మాజీ ఉపాధ్యక్షుడు చైర్మన్ లక్ష్మణ్ ,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



## బాలానగర్ లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



ప్రజాబలం : బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బండి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లోకల్ కాదనే వాళ్లే అసలు లోకల్ కాదని, ప్రతిసారి ఇలాంటి వాళ్లకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కార్యకర్తలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటామన్నారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలే పార్టీ కుటుంబ సభ్యులని, వారితోనే పార్టీ విజయం సాధ్యమన్నారు. పార్టీ బలహీనంగా ఉన్నచోట కార్యకర్తలను సమన్వయం చేయాలని నాయకులకు సూచించారు. త్వరలో పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని హరివర్ధన్ రెడ్డిఅన్నారు.

## దృఢ సంకల్పం కలిగిన కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ప్రజాబలం శేర్లింగంపల్లి : దృఢ సంకల్పం కలిగిన కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని, బిఆర్ఎస్ కార్యకర్తల వల్లే పార్టీ బలంగా ఉందని, ఎంపీ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం అయినా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు చేవెళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు. ఈ భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు, అధ్యక్షులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయభిలాషులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టీడీపీలోకి వలసలు

తిరుపతి రూరల్ మండలంలో వై.సీ.పీకి బీటలు వారుతున్నాయి. వైసిపి పార్టీని వీడుతున్న ముఖ్య నాయకులు సైకిల్ ఎక్కే ఉత్సాహంలో ఉన్నారు. ఈ వరుస క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. టిడిపి ముఖ్య నాయకులు జేబీ శ్రీనివాస్ మార్గదర్శకంలో పలువురు ముఖ్య వైసీపీ నాయకులు టిడిపి సైకిల్ ఎక్కారు. ఈ కోవలో శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్ రెడ్డి, లోకేష్, దినేష్ , చంద్ర, సురేష్, చందు చౌదరు తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com